మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

# నేటి ఈవార్తలు

దినపత్రిక

NETI EVARTHALU

మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

శుక్రవారం FRIDAY 26-12-2025 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00 | సంపుటి: 1 Volume:1 | సంచిక: 177 Issue: 177

26 డిసెంబర్ 2025 - శుక్రవారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు పుష్య మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:47 సూర్యాస్తమయం - సా. 5:45 తిథిః షష్ఠి మ. 1:40 వరకు తరువాత సప్తమి సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం శతభిష ఉ. 8:50 వరకు తరువాత పూర్వాభాద్ర యోగం సిద్ధి మ. 1:52 వరకు కరణం తైతుల మ. 1:40 వరకు గరజి రా. 1:280 వరకు వర్జ్యం మ. 3:26 నుండి సా. 5:03 వరకు దుర్ముహూర్తం ఉ. 8:59 నుండి ఉ. 9:43 వరకు మ. 12:38 నుండి మ. 1:22 వరకు రాహుకాలం ఉ. 10:54 నుండి మ. 12:16 వరకు యమగండం మ. 3:01 నుండి సా. 4:23 వరకు గుళికాకాలం ఉ. 8:09 నుండి ఉ. 9:32 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:11 నుండి తె. 5:59 వరకు అమృత ఘడియలు రా. 1:01 నుండి రా. 2:38 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:54 నుండి మ. 12:38 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున

Published from Jagitial
www.evarthalu.com

## జీమెయిల్ ఐడీ అడ్రస్ మార్చుకోవచ్చు!

జీ-మెయిల్ వాడేవారికి గూగుల్ శుభవార్త చెప్పింది. జీమెయిల్ ఐడీని మార్చుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. అవగాహన లేక, పేర్లు అందుబాటులో లేక ఏదో ఒక యూజర్ ఐడీతో కొందరు మెయిల్ ఐడీని క్రియేట్ చేసుకుంటుంటారు. దాన్ని మార్చుకోవడం కుదరదు.

పాత మెయిల్ ఐడీ డేటాను అలాగే ఉంచుతూ కేవలం మెయిల్ ఐడీని మార్చుకునే వెసులుబాటును గూగుల్ తీసుకొచ్చింది. గూగుల్‌కు సంబంధిం చిన సపోర్ట్ పేజీ లో ఈ ఆప్షన్ కనిపిస్తోంది. చివర్లో జీమెయిల్.కామ్ అలానే ఉంటూ అడ్రస్‌ను తరువాయి 2 వ పేజీలో...



## జవాన్లు సోషల్ మీడియా వాడొచ్చు.. కానీ! కండీషన్స్ అప్లై: భారత ఆర్మీ

కొంతకాలంగా సోషల్ మీడియా వినియోగంపై కఠిన ఆంక్షలు పాటిస్తున్న భారత రక్షణ శాఖ, సైనికుల విషయంలో ఒక కీలక నిర్ణయం తీసుకుంది. నేటి తరం డిజిటల్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, జవాన్లు, అధికారులు సోషల్ మీడియా వాడేకుందుకు అనుమతి ఇచ్చింది. 2

## ఐఫోన్ ఎస్ఈకి యాపిల్ గుడ్‌బై

యాపిల్ 2025తో అనేక రకాల స్మార్ట్‌ఫోన్ మోడళ్లతో పాటు ఐప్యాడ్, మ్యాక్, వాచ్, ఇతర డివైజ్‌లకు గుడ్‌బై చెప్పనుంది. థర్డ్ పార్టీ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి చోట్ల ఆయా ఫోన్లు అందుబాటులో ఉంటాయి.

కానీ, స్టాక్ పూర్తయిన తర్వాత అవి కూడా మార్కెట్ల నుంచి పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో తరువాయి 2 వ పేజీలో...



## నలుగురు తెలంగాణవాసులు దుర్మరణం

**మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం**

**మృతులంతా మహిళలే కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు**



కుమ్రంభీం ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): ఆస్పత్రికి వెళ్లి వస్తుండగా కారు అదుపుతప్పి వంతెన పైనుంచి పడిన ఘటనలో నలుగురు మహిళలు మృతిచెందారు. మహారాష్ట్రలోని దేవాడ-సోండో సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కుమ్రం భీమ్ - 2 వ పేజీలో...

### బంగారం-వెండి ధరలు

| | |
|---|---|
| బంగారం (గ్రాము-24 క్యారెట్స్): | రూ.13,925 |
| వెండి (గ్రాము): | రూ.245 |
| ప్లాటినం (గ్రాము): | రూ.6,463 |

**కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం**

# 20 మంది బూడిద



కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 20 మందికి ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. సీబర్డ్ ట్రావెల్స్ కు చెందిన ఈ స్లీపర్ కోచ్ బస్సు అది. 30 మంది ప్రయాణికులతో బుధవారం 8:25 గంటలకు బెంగళూరులోని గాంధీనగర్ నుంచి గోకర్ణకు బస్సు బయలుదేరింది. బస్సులో ఉన్న ప్రయాణికుల్లో 25 మంది గోకర్ణ, ఇద్దరు శివమొగ్గ, ఇద్దరు కుమటాకు చేరుకోవాల్సి ఉంది. వేకువజామున సుమారు 2:45 నిమిషాల ప్రాంతంలో చిత్రదుర్గ జిల్లాలో ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారి 48పై హిరియూర్ సమీపంలోని జవనగొండనహల్లి-గోరట్లు క్రాస్ వద్ద అదుపు తప్పింది. ఓ భారీ కంటైనర్ ను అతివేగంగా ఢీ కొట్టింది. ఆ వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఢీకొన్న తీవ్రతకు క్షణాల్లోనే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. కనీసం తప్పించుకునే అవకాశం కూడా లేకపోయింది.

## అదుపు తప్పి కంటైనర్‌తో ఢీ


**ఒక్కసారిగా చెలరేగిన మంటలు.. నిద్రలోనే ప్రయాణికులు సజీవ దహనం**



చిత్రదుర్గ: కంటైనర్ సైతం మంటలబారిన పడింది. ఈ ఘటనలో ప్రయాణికులు సజీవదహనం అయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉండటంతో బయటపడే అవకాశమే వారికి లభించలేదు. అకస్మాత్తుగా చెలరేగిన మంటల నుండి 10 మంది కాలిన గాయాలతో కిటికీ అద్దాలను పగులగొట్టి బయటికి రాగలిగారు. సమాచారం అందిన వెంటనే చిత్రదుర్గ జిల్లా పోలీసులు, అగ్నిమాపక దళం సిబ్బంది వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకురావడానికి, సహాయక చర్యలు చేపట్టడానికి తీవ్రంగా శ్రమించారు. చిత్రదుర్గ జిల్లాలో జరిగిన ప్రమాదం నుంచి తరువాయి 2 వ పేజీలో...

## క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ కేథడ్రల్స్ చర్చిలో ప్రార్థనలు**



క్రిస్‌మస్ సందర్భంగా ప్రధాని మోదీ గురువారం క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. న్యూఢిల్లీలోని కేథడ్రల్ చర్చి ఆఫ్ ది రిడంప్షన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీ, ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన పెద్ద సంఖ్యలో క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనల్లో పాల్గొన్నారు.

న్యూఢిల్లీ: ఢిల్లీ బిషప్ రెవరెండ్ డాక్టర్ పాల్ స్వరూప్ ఈ సేవ సమయంలో ప్రధానమంత్రి కోసం ప్రత్యేక ప్రార్థన కూడా చేశారు. 'ఢిల్లీలోని కేథడ్రల్ చర్చి ఆఫ్ ది రిడంప్షన్‌లో క్రిస్మస్ ఉదయం సేవకు హాజరయ్యారను. ఈ సేవ ప్రేమ, శాంతి, కరుణ అకాల సందేశాన్ని ప్రతిబింబిస్తుంది. క్రిస్మస్ స్ఫూర్తి మన సమాజంలో సామరస్యం, సద్భావనను ప్రేరేపిస్తుంది' అని మోదీ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో తరువాయి 2 వ పేజీలో...

### విశ్వవాణి



రోమేనియా ప్రభుత్వం రూ.8,900 కోట్లతో డ్రాకులా థీమ్ పార్కును నిర్మిస్తోంది. 2027 నాటికి ఈ పార్కును ప్రారంభించే దిశగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో 1,200 హోటళ్లు, థర్మల్ స్పా, 22,500 మంది కూర్చొనేలా ఎంటర్‌టైన్‌మెంట్ అరేనా తదితర సదుపాయాలను ఏర్పాటు చేస్తోంది.

# రేవంత్ వీధి రౌడీ



## చెట్టుకు కట్టేసి కొట్టాలి

**లాగులో తొండలు వదలాలి.. మాజీమంత్రి హరీశ్ ఫైర్**

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్రను తక్కువ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై హరీశ్రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "కేసీఆర్ లేకుంటే తెలంగాణ లేదు" అని స్పష్టం చేస్తూ, ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన యోధుడిని ఒక తండ్రి సమానుడిగా గౌరవించాల్సింది పోయి, ఇష్టానుసారంగా మాట్లాడటం రేవంత్ అవివేకమని హరీశ్ విమర్శించారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కేసీఆర్ నిలబెట్టారని, అటువంటి నాయకుడిపై విమర్శలు తరువాయి 2 వ పేజీలో...



2

## అడవి తల్లుల వద్దకు బిడ్డలు

**మేడారానికి పోటెత్తిన భక్తులు**

**వరుస సెలవులతో ముందస్తు మొక్కులు**

**లక్నవరం, రామప్పకూ పర్యాటకుల క్యూ**

మేడారం మహా జాతర మరో నెల మీద మూడు రోజులు ఉండగానే అమ్మవార్ల దర్శనం కోసం గురువారం భక్తులు పోటెత్తారు.



## హెర్బల్ టీ అనొద్దు!

**ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆదేశాలు**

న్యూఢిల్లీ: గ్రీన్ టీ, హెర్బల్ టీ, ఫ్లవర్ టీ.. ఇలా ఛాయ్‌లో బోలెడు రకాలు. అయితే, కేవలం టీ పొడితో తయారుచేసేవి మాత్రమే టీ అని ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) కీలక ఆదేశాలు ఇచ్చింది. మూలికలు, మొక్కల నుంచి సేకరించిన మిశ్రమాలతో తయారుచేసేవాటిని టీ పేరుతో పిలవొద్దని ఆహార వ్యాపార నిర్వాహకుల కు సూచించింది. ఇవేవీ కామెల్లియా సినెన్సిస్ (తేయాకు తరువాయి 2 వ పేజీలో...

## మరో హిందువును కొంటి చంపారు!

**బంగ్లాదేశ్‌లో మరో దుర్ఘటన**

ఢాకా: అల్లర్లతో రగులుతున్న బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తిని కొట్టి చంపారు. అతడు దోపిడీలకు పాల్పడుతున్నట్లు ఆ దేశ పోలీసులు ఆరోపించారు. కొన్ని రోజుల్లోనే ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపడంపై బంగ్లాదేశ్‌లోని హిందువులు ఆందోళన చెందుతున్నారు. బంగ్లాదేశ్‌లోని రాజ్‌బరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పంగ్షా గ్రామానికి తరువాయి 2 వ పేజీలో...



## 'బంగ్లా' కోసం ప్లాన్!

**నా దగ్గర ప్రణాళిక ఉంది..**

**తారిక్ రెహమాన్ వెల్లడి**

**17 ఏళ్ల తర్వాత స్వదేశానికి**



2

## రాశి ఫలాలు
26.12.2025

మేషం: స్థిరాస్తి ఒప్పందాలలో పునరాలోచన చేయడం మంచిది. వృత్తి ఉద్యోగాలలో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. చేపట్టిన వ్యవహారాలు కొంత మందకోడిగా సాగుతాయి. వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది. కుటుంబ సభ్యులతో చిన్న పాటి వివాదాలు ఉంటాయి.

వృషభం: నూతన వ్యాపార ప్రారంభానికి అవరోధాలు తొలగుతాయి. వృత్తి ఉద్యోగాలలో నూతన ప్రోత్సాహకాలు అందుతాయి. దూర ప్రయాణాలలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీలు ఆశాజనకంగా సాగుతాయి. అనుకున్న పనులు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారు. సోదరులతో వివాదాలను తెలివిగా పరిష్కరించుకుంటారు.

మిధునం: గృహమున విందు వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఉంటాయి. నిరుద్యోగ ప్రయత్నాలలో విజయం సాధిస్తారు.

కర్కాటకం: చిన్ననాటి మిత్రులతో విలువైన సమయాన్ని గడుపుతారు. చేపట్టిన పనులలో నూతన ప్రణాళికలు అమలుపరచి సకాలంలో పూర్తిచేస్తారు. వృత్తి ఉద్యోగాల్లో అధికారులతో మాట పట్టింపులు ఉంటాయి. వ్యాపారాలలో స్వల్ప లాభాలను అందుకుంటారు. కుటుంబ పెద్దలతో చిన్నపాటి మాటపట్టింపులుంటాయి.

సింహం: భూ సంబంధిత వ్యాపారస్తులకు ఆశించిన లాభాలు అందుతాయి. కుటుంబ సభ్యులతో దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులతో విలువైన సమయాన్ని గడుపుతారు. వృత్తి ఉద్యోగాల్లో అధికారులతో మాట పట్టింపులు ఉంటాయి. గృహమున కొందరి ప్రవర్తన వలన మానసికంగా ఇబ్బందికి గురవుతారు.

కన్య: దైవ సేవా కార్యాక్రమాలలో పాల్గొంటారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉంటుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించిన ఆశించిన లాభాలు అందుకుంటారు. వృత్తి ఉద్యోగాల్లో శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అన్ని రంగాల వారికి అనుకూల ఫలితాలు ఉంటాయి.

తుల: నూతన వస్తు వాహనాలు కొనుగోలు చేస్తారు. మీ ఆలోచనలు కుటుంబ సభ్యులకు నచ్చేవిధంగా ఉండవు. వాహన సంభందమైన సమస్యలు కలుగుతాయి. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నలాలో అవరోధాలు తొలగుతాయి. వ్యాపారాలలో స్వంత ఆలోచనలు అమలు పరచడం మంచిది. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలుంటాయి.

వృశ్చికం: శత్రు సమస్యలు తొలగుతాయి.ఆదాయ మార్గాలు సంతృప్తికరంగా సాగుతాయి. సన్నిహితుల నుండి ఆశ్చర్యకర విషయాలు తెలుస్తాయి. బంధువులతో దైవ కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు లభిస్తాయి. కొన్ని వ్యవహారాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుని ముందుకు సాగడం మంచిది.

ధనస్సు: గృహమున కొన్ని సంఘటనలు ఆశ్చర్యం కలిగిస్తాయి. రావలసిన సొమ్ము సకాలంలో చేతికి అంది అవసరాలు తీరుతాయి. వ్యాపార ప్రారంభమునకు అవరోధాలు అధిగమించి ముందుకు సాగుతారు. బంధు మిత్రుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా సానుకూల ఫలితాలుంటాయి.

మకరం: నిరుద్యోగులకు చాలాకాలంగా వేచి చూస్తున్న అవకాశములు అందుతాయి. పనితీరుతో అధికారులను ఆకట్టుకుంటారు. సేవ కార్యక్రమాలకు ధన సహాయం అందిస్తారు ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కుంభం: సన్నిహితుల నుండి అందిన ఒక వార్త ఉత్సాహం కలిగిస్తుంది. అన్ని రంగాల వారికీ అనుకూల పరిస్థితులుంటాయి. వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా సాగుతాయి. ఉద్యోగమున పదోన్నతులు పెరుగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చేపట్టే పనులను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తారు.

మీనం:కుటుంబ వ్యవహారాలలో కీలక నిర్ణయాలు అమలు పరుస్తారు. చేపట్టిన పనులలో శ్రమ మరింత అధికం అవుతుంది. ఉద్యోగ విషయమై అధికారులతో చర్చలు ఫలించవు. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. దీర్ఘకాలిక ఋణ భారం అధికమౌతుంది. బంధు మిత్రులతో చిన్నపాటి వివాదాలు ఉంటాయి.

# అడవి తల్లుల వద్దకు బిడ్డలు

**మేడారానికి పోటెత్తిన భక్తులు**
**వరుస సెలవులతో ముందస్తు మొక్కులు**
**లక్నవరం, రామప్పకూ పర్యాటకుల క్యూ**

ములుగు, డిసెంబర్ 25 (ఈవార్తలు): మేడారం మహా జాతర మరో నెల మీద మూడు రోజులు ఉండగానే అమ్మవార్ల దర్శనం కోసం గురువారం భక్తులు పోటెత్తారు. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి మేడారం చేరుకోవడానికి భక్తులు వేలాది ప్రైవేటు వాహనాల్లో బయలుదేరిన సందర్భంగా ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులతో కిటకిటలాడింది. ముందస్తు మొక్కుల్లో భాగంగా మేడారానికి వెళ్లే భక్తులు గట్టమ్మ తల్లికి తలవంచందే బయలుదేరారు. ఈ సందర్భంగా గట్టమ్మ దేవాలయం వద్ద ఉదయం 5 గంటల నుంచి భక్తుల తాకిడి ఎక్కువైంది. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం మేడారానికి బయలుదేరిన భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి గద్దెల ప్రాంతానికి చేరుకున్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా.. సెలవు దినం ఉండటంతో పాటు శుక్రవారం బాక్సింగ్ డే సెలవు దినం ఉండగా అమ్మవారిని దర్శించుకున్న అనంతరం పర్యాటక ప్రాంతాలను వీక్షించేందుకు భక్తులు బయలుదేరారు. గురువారం దాదాపు 2 లక్షలకు పైగా మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఒకవైపు ఆలయ పునరుద్ధరణ పనులు జరుగుతుండగా మరోవైపు భక్తుల తాకిడి పెరిగిపోవడంతో పనులకు కొంత ఆటంకం కలిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. అమ్మ వాళ్ళని దర్శించుకున్న భక్తులు సమీపంలోని అటవీ ప్రాంతంలో విందు ఆరగించి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలైన రామప్ప, లక్నవరం, బ్లాక్ బెర్రీ, లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం, బోగత జలపాతం, దట్టమైన అటవీ ప్రాంతాలను సందర్శించారు. అమ్మ వాళ్ళని దర్శించుకున్న భక్తులు ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం గ్రామానికి వెళ్లి రహదారిలో ఏర్పాటు చేసిన గిరిజనుల సాంప్రదాయ విగ్రహాలను



చూసి మంత్రముగ్ధులయ్యారు. ముందస్తు మొక్కలలో భాగంగా రానున్న రోజుల్లో భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉందని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు: సీతక్క

మేడారం మహా జాతర సందర్భంగా ముందస్తు మొక్కుల్లో భాగంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, అభివృద్ధి పనులను నిర్ణీత సమయానికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జంపన్న వాగు వద్ద ఉన్న స్నాన ఘట్టాలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, కొంగలమడుగు నుంచి జంపన్న వాగు వరకు రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. మంత్రి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి , స్థానిక ఎమ్మార్వో సురేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ వీధి రౌడీ

మొదటి పేజీ తరువాయి

చేయడం అంటే తెలంగాణ ప్రజలను అవమానించడమేనని ఆయన ఆరోపించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి వీధి రౌడీలా మాట్లాడటం రేవంత్ రెడ్డి సంస్కారానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని తూర్పారబడుతూ పలు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి పార్టీలు మారడం, సీట్లు కొనుగోలు చేయడం, చిల్లర రాజకీయాలు చేయడం అలవాటని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా అధికారంలో ఉంటూ కమీషన్లు దండుకోవడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని విమర్శించారు. రేవంత్ గతంలో చేసిన పనులను గుర్తు చేస్తూ.. ఆయన మాటల తీరు, ప్రవర్తన ప్రజాస్వామ్యానికి చేటు కలిగిస్తున్నాయని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి భాష కేవలం రాజకీయ పతనాన్ని సూచిస్తుందని, ఆయన నైతికత లేని నాయకుడని హరీశ్ రావు ఘాటుగా విమర్శించారు.

## జీమెయిల్ ఐడీ అడ్రస్ మార్చుకోవచ్చు!

మొదటి పేజీ తరువాయి

మార్చుకోవచ్చు. కొత్త మెయిల్ ఐడీని ఎంచుకున్నప్పటికీ.. దాన్ని పాత అకౌంట్‌గానే గూగుల్ పరిగణిస్తుంది. అంటే పేరు మాత్రమే మారుతుంది. ఈ లెక్కన పాత మెయిల్ ఐడీకి వచ్చిన ఫొటోలు, మెసేజులు, మెయిల్స్ పోతాయన్న బాధ ఉండదు. అయితే, ఒకసారి గూగుల్ ఐడీ మార్చుకుంటే మళ్లీ ఏడాది వరకు మార్చుకొనే వెసులుబాటు ఉండదు. అలానే మొత్తంగా మూడుసార్లు మాత్రమే మెయిల్ ఐడీని మార్చుకునే అవకాశం ఉంటుంది. ఈ ఆప్షన్ ప్రస్తుతానికి అందరికీ అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది.

## మరో హిందువును కొంటి చంపారు!

మొదటి పేజీ తరువాయి

చెందిన 29 ఏళ్ల అమృత్ మండల్ అలియాస్ సామ్రాట్ క్రిమినల్ ముఠా నడుపుతున్నాడని, దోపిడీలకు పాల్పడుతున్నాడని బంగ్లాదేశ్ పోలీసులు ఆరోపించారు. కాగా, డిసెంబర్ 24న రాత్రి 11 గంటల సమయంలో డబ్బుల వసూలు కోసం గ్రామానికి చెందిన షాహిదుల్ ఇస్లాం ఇంటికి అనుచరులతో కలిసి సామ్రాట్ వెళ్లినట్లు ఆ దేశ మీడియా తెలిపింది. ఆ కుటుంబం దొంగలు అని అరవడంతో స్థానికులు సామ్రాట్‌పై దాడి చేసినట్లు పేర్కొంది. ఇతర వ్యక్తులు పారిపోగా సహచరులలో ఒకరైన ఆయుధాలు కలిగిన మొహమ్మద్ సలీమ్‌ను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు మీడియా తెలిపింది. మరోవైపు గ్రామస్తుల దాడిలో తీవ్రంగా గాయపడిన సామ్రాట్‌ను ఆసుపత్రికి తరలించగా అతడు అప్పటికే మరణించినట్లు బంగ్లాదేశ్ పోలీస్ అధికారి తెలిపారు. హత్యతోపాటు మరో కేసు అతడిపై నమోదైనట్లు చెప్పారు. కొంతకాలం భారత్‌లో అజ్ఞానంలో ఉన్న సామ్రాట్ ఇటీవలే గ్రామానికి తిరిగి వచ్చినట్లు వెల్లడించారు. కాగా, మైమెన్‌సింగ్‌లోని భలుకాలో 27 ఏళ్ల హిందూ వస్త్ర కార్మికుడు దిపు చంద్ర దాస్‌ను కొట్టి చంపిన కొద్ది రోజుల్లోనే మరో హిందూ వ్యక్తి సామ్రాట్‌ను జనం కొట్టి చంపారు. వరుస సంఘటనల నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని హిందువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నలుగురు తెలంగాణవాసులు దుర్మరణం

మొదటి పేజీ తరువాయి

ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన నలుగురు మహిళలు దుర్మరణం పాలయ్యారు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్ నగర్ పట్టణంలోని నిజాముద్దీన్ కాలనీకి చెందిన జాకీర్ కుటుంబం కారులో వైద్యం కోసం నాగ్‌పూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లింది. కారులో నిజాముద్దీన్ కుటుంబంతోపాటు బంధువులు కూడా ఉన్నారు. ఆస్పత్రిలో పని పూర్తయిన అనంతరం వారు తిరుగ ప్రయాణం అయ్యారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి వంతెన పైనుంచి కింద పడింది. దాంతో జాకీర్ భార్య సల్మా బేగం, కుమార్తె శబ్రీమ్ తోపాటు బంధువులు అఫ్జా బేగం, సహారా మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చంద్రపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

### జవాన్లు సోషల్ మీడియా వాడొచ్చు.. కానీ!
## కండీషన్స్ అప్లై: భారత ఆర్మీ

న్యూఢిల్లీ: కొంతకాలంగా సోషల్ మీడియా వినియోగంపై కఠిన ఆంక్షలు పాటిస్తున్న భారత రక్షణ శాఖ, సైనికుల విషయంలో ఒక కీలక నిర్ణయం తీసుకుంది. నేటి తరం డిజిటల్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, జవాన్లు, అధికారులు సోషల్ మీడియా వాడేకుందుకు అనుమతి ఇచ్చింది. కాకపోతే, కొన్ని షరతులను విధిస్తూ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. రక్షణ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను సమాచారం తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలి. ఫోటోలు లేదా వీడియోలు పోస్ట్ చేయడం, రీల్స్ షేర్ చేయడం, ఇతరుల పోస్టులకు కామెంట్లు పెట్టడం లేదా లైక్ చేయడం వంటి పనులకు అనుమతి లేదు. ఇవే నిబంధనలు యూట్యూబ్, ఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లకూ వర్తిస్తాయి. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో తెలిసిన వ్యక్తులతో సాధారణ సమాచారాన్ని పంచుకోవడానికి అనుమతి ఉంది. లింక్డ్‌ఇన్‌ను రెజ్యూమ్ అప్‌లోడ్ చేయడానికి లేదా ఉద్యోగ సంబంధిత సమాచారం కోసం మాత్రమే వాడాలి.

## 20 మందిబూడిద

మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు త్రుటిలో తప్పించుకున్నారు. టి.దర్శహళ్లి నుంచి దండేలికి వెళ్తున్న ఓ టూర్ బస్సు.. ప్రమాదానికి గురైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు సమాంతరంగా ప్రయాణించింది. ఈ టూర్ బస్సులో 42 మంది విద్యార్థులున్నారు. ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొనడంతో ఆ ప్రమాద ధాటికి స్కూల్ బస్సు కూడా అదుపు తప్పింది. ఈక్రమంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సును వెనక నుంచి ఢీకొట్టి రోడ్డు పక్కకు జారింది. అయితే, పిల్లల బస్సుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

### ప్రధాని, రాష్ట్రపతి దిగ్భ్రాంతి

కర్ణాటక ప్రమాదంపై ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేంద్రం తరఫున మృతుల కుటుంబాలకు ప్రధాని రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు.



## క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

పాల్గొన్న వీడియోను, ఫొటోలను కూడా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. అలాగే, దేశవ్యాప్తంగా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు బోధనలు మన సమాజంలో సామరస్యాన్ని బలోపేతం చేయుగాక అని పేర్కొన్నారు.

### యూపీలో రాష్ట్ర ప్రేరణా స్థల్ ప్రారంభం

అటు.. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'రాష్ట్ర ప్రేరణా స్థల్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు. సుమారు 65 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, 230 కోట్ల రూపాయల భారీ వ్యయంతో ఈ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించింది. ఈ ప్రాజెక్టు దేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ప్రజలలో దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ఇది ఒక గొప్ప వేదిక అవుతుందని ప్రధాని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పలువురు ఉన్నతాధికారులు మరియు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ ప్రేరణా స్థల్‌లో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మరియు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిల భారీ కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ ముగ్గురు మహనీయులు దేశాభివృద్ధికి వేసిన పునాదులను, వారు అందించిన విశిష్ట సేవలను స్మరిం చుకునేలా ఈ విగ్రహాలను తీర్చిదిద్దారు. కేవలం విగ్రహాలే కాకుండా, వారి జీవిత విశేషాలను వివరించే గ్యాలరీలు కూడా ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యాటకులకు మరియు సందర్శకులకు ఇది ఒక విజ్ఞాన గనిగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## హెర్బల్ టీ అనొద్దు!

మొదటి పేజీ తరువాయి

శాస్త్రీయ నామం) సేకరించినవి కానందున, టీగా వ్యవహరించొద్దని సూచించింది. చట్టం ప్రకారం.. ఇది తప్పుడు, తప్పుదోవ పట్టించే ప్రచారం అవుతుందని పేర్కొంది. అలా చేయడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006ను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేసింది. తేయాకు నుంచి సేకరించిన వాటిని మాత్రమే టీగా వ్యవహరించాలని స్పష్టం చేసింది. కాంగ్రా టీ, గ్రీన్ టీ, ఇన్‌స్టంట్ టీ వంటి రకాలను టీగా వ్యవహరించొచ్చని పేర్కొంది. ఈ–కామర్స్ సంస్థలు, తయారీదారులు, ప్యాకింగ్, మార్కెటింగ్, దిగుమతిదారులు, విక్రేతలంతా ఈ నిబంధనలు పాటించాలని స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయిలో ఈ ఆదేశాలు అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించింది.

## ఐఫోన్ ఎస్ఈకి యాపిల్ గుడ్‌బై

మొదటి పేజీ తరువాయి

మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడంతో టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోనను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో (ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది. ఇతర పరికరాల్లో ఎయిర్‌పాడ్స్ ప్రో (2వ జనరేషన్), విజన్ ప్రో(ఎం2 వర్షన్) విక్రయాలను నిలిపేసింది.

### విద్య, ఉద్యోగవాణి

**టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగాలు**

ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ: 84 పోస్టులు
సూపర్‌వైజర్ ట్రైనీ: 114 పోస్టులు
మొత్తం పోస్టులు: 198
దరఖాస్తు తేదీలు: డిసెంబర్ 30–జనవరి 20,2026 వరకు
వేతనం: నెలకు రూ.27,080- రూ.81,400 వరకు
వెబ్‌సైట్: https://www.tgprb.in/

# 'బంగ్లా' దేశం కోసం ప్లాన్!

**నా దగ్గర ప్రణాళిక ఉంది.. తారిక్ రెహమాన్ వెల్లడి**


ఢాకా: బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత గురువారం లండన్ నుంచి ఢాకాకు తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా ఢాకాలో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ఆయన.. 'అల్లా అనుకుంటే, మన ఆకాంక్షలకు అనుగుణమైన బంగ్లాదేశ్‌ను సృష్టించడానికి కలిసి పని చేస్తాం, కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో, దేశాన్ని నడిపించడానికి ఎవరు ముందుకు వచ్చినా, మనమందరం ఆయన నాయకత్వంలో, ఆ కొత్త నాయకుడు చూపిన మార్గంలో అభివృద్ధి కోసం కలిసి పని చేస్తాం' అని అన్నారు. తారిక్ గురువారం ఉదయం 11:41 గంటలకు 'విమాన్ బంగ్లాదేశ్' విమానంలో ఢాకాలోని హజ్రత్ షా జలాల్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. తారిక్ రెహమాన్‌కు స్వాగతం పలికేందుకు వేలాది మంది బీఎన్‌పీ కార్యకర్తలు, మద్దతుదారులు వీధుల్లోకి వచ్చారు. వారిని ఉద్దేశించి మాట్లాడిన తారిక్... 'నా దగ్గర దేశ ప్రజల కోసం, దేశం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల స్థితిగతులు మార్చేందుకు ఒక ప్రణాళిక ఉంది' అని చెప్పారు. అయితే, ఆ ప్రణాళిక ఏమిటో ఆయన చెప్పలేదు. తన ప్రసంగం చివర్లో హింస ఆపాలని ప్రజలను కోరిన ఆయన 'దేశంలో శాంతిని నెలకొల్పడం మన అందరి బాధ్యత'



అన్నారు. బంగ్లాదేశ్‌లో వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలకు ముందు తారిక్ రెహమాన్ స్వదేశానికి తిరిగొచ్చారు. అవామీ లీగ్‌ను ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించారు. ఈ పరిస్థితుల్లో.. బీఎన్‌పీ ఎన్నికల్లో గెలిస్తే, తారిక్ రెహమాన్ బంగ్లాదేశ్ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉంది. ఆయన తల్లి ఖలీదా జియా ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్నారు. బీఎన్‌పీ బాధ్యతను తారిక్ రెహమానే చూసుకుంటున్నారు.

# జీహెచ్ఎంసీలో జోన్లు, సర్కిళ్లు పెంపు

## తుది నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం




హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ) స్వరూపం సమూలంగా మారిపోయింది. నగర పాలనలో కీలకమైన వార్డుల పునర్విభజన ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం తుది ఆమోదముద్ర వేసింది. ప్రస్తుతం ఉన్న 150 వార్డుల సంఖ్యను 300కి పెంచుతూ పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ గురువారం తుది గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): నగర శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో ఈ విస్తరణ అనివార్యమైంది. ఈ నిర్ణయంతో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరించింది. రాబోయే 2026-27 జాతీయ జనాభా గణనను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పరిపాలనా సరిహద్దులను ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ గడువును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వార్డుల పునర్విభజన ప్రక్రియను వేగంగా పూర్తి చేసింది. ఏకీకృత పాలన, పన్నుల విధానం, మెరుగైన పౌర సేవలు అందించే లక్ష్యంతో "తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్" ఏర్పాటులో భాగంగా ఈ విస్తరణ చేపట్టారు. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం సుమారు 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2,050 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. జనాభా కూడా 1.34 కోట్లకు చేరనుంది. దీంతో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించనుంది. డిసెంబర్ 9న ప్రభుత్వం 300 వార్డులతో ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసి, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు ఆహ్వానించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌరుల నుంచి రికార్డు స్థాయిలో 5,945 అభ్యంతరాలు అందాయి. వీటిని పరిశీలించిన సాంకేతిక కమిటీ, పలు కీలక మార్పులకు సిఫార్సు చేసింది. ముఖ్యంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 'బాగ్ అంబర్‌పేట్', 'వనస్థలిపురం', 'మోండా మార్కెట్' వంటి చారిత్రక పేర్లను పునరుద్ధరించారు. కొన్ని చోట్ల సహజ సరిహద్దులైన నాలాలు, ప్రధాన రహదారులను పరిగణనలోకి తీసుకుని వార్డుల సరిహద్దులను సవరించారు. అయితే, ఈ ప్రక్రియను హడావుడిగా, అశాస్త్రీయంగా నిర్వహిస్తున్నారని, తమ ప్రాంతాలను అన్యాయంగా విభజించారని ఆరోపిస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లను విచారించిన ఉన్నత న్యాయస్థానం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక న్యాయస్థానాల జోక్యం పరిమితంగా ఉంటుందని స్పష్టం చేసింది. పునర్విభజన ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో ప్రభుత్వానికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్రియపై బీఆర్ఎస్, ఏఐఎంఐఎం, బీజేపీ వంటి ప్రతిపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఇది పూర్తిగా ఏకపక్ష, అప్రజాస్వామిక నిర్ణయమని, రాజకీయ లబ్ధి కోసమే తమకు పట్టున్న ప్రాంతాలను విడగొట్టేలా "గెర్రీమాండరింగ్" చేశారని ఆరోపించాయి. తాజా గెజిట్ నోటిఫికేషన్‌తో వార్డుల సరిహద్దులు ఖరారయ్యాయి. తదుపరి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్తగా ఏర్పడిన 300 వార్డులకు ఓటర్ల జాబితాను కేటాయించే ప్రక్రియను ప్రారంభిస్తుంది. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న 6 జోన్లను 12కి, 30 సర్కిళ్లను 60కి పెంచే అవకాశం ఉంది. 2026 ఫిబ్రవరిలో ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ముగియనుండటంతో, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలు 300 వార్డులకు జరగనున్నాయి.



# సొంత పార్టీకి ద్రోహం చేశారు

### అలాంటివారిని ఉపేక్షించబోం: మంత్రి వివేక్

మంచిర్యాల, డిసెంబర్ 25 (ఈవార్తలు): మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా ఒకవైపు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తూనే, మరోవైపు అక్రమాలు, పార్టీ ద్రోహాలపై గట్టి హెచ్చరికలు జారీ చేశారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రైస్తవ సోదరులను కలిశారు. పర్యటనలో భాగంగా చెన్నూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ, చెన్నూరును అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో సోలార్ విద్యుత్ సరఫరా అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో రైతులు, గ్రామీణ ప్రజలకు విద్యుత్ భారం తగ్గించేలా పునరుత్పాదక శక్తిపై దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. పంచాయతీ ఎన్నికల గురించి మాట్లాడుతూ, కొందరు పార్టీకి ద్రోహం చేశారని వివేక్ కీలక ఆరోపణలు చేశారు. అక్రమార్కులకు అండగా నిలబడి, ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ఇలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడేవారికి అధికారులు, పోలీసులు వత్తాసు పలకడం తక్షణమే ఆపాలని మంత్రి హితవు పలికారు. చెన్నూరులో ఇసుక మాఫియాకు ఎలాంటి చోటు లేదని మంత్రి తేల్చిచెప్పారు. సొంత పార్టీకి చెందిన వారైనా సరే, అక్రమాలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని గట్టిగా హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో 31 వరకు తనిఖీలు

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): 2026 నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31 వరకు హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా ఈరోజు నిర్వహించిన తనిఖీలలో 304 మంది పట్టుబడ్డారు. ట్రాఫిక్ పోలీసులు వారి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈగల్ టీమ్ సిబ్బంది మేడిపల్లిలోని గంజాయి పెడ్లర్స్‌పై దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేసింది. మేడిపల్లి పోలీసులతో కలిసి ఈ దాడులు నిర్వహించారు. నిందితుల నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిని అక్రమ్, షఫీ, పృథ్వీరాజ్, రాహుల్‌గా గుర్తించారు. పృథ్వీరాజ్ కొవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయి, ఆ తరువాత ఒడిశా నుంచి గంజాయి తెచ్చి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# కేసీఆర్ జగన్ ఒప్పందమేంటి?


## కేసీఆర్ కుటుంబం తెలంగాణకు శని.. కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్, డిసెంబర్ 25 (ఈవార్తలు): కృష్ణా నదీ జలాల అంశంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ ఇప్పుడు కృష్ణా జలాల విషయాన్ని తెరపైకి తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదని స్పష్టంగా చెప్పారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు జరిగిన నష్టానికి పూర్తిగా కేసీఆర్‌నే బాధ్యుడని వ్యాఖ్యానించారు. కృష్ణా నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను కేసీఆర్ తాకట్టు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు. "కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. 575 టీఎంసీల కోసం పోరాడాల్సిన సందర్భంలో కేసీఆర్ మౌనంగా ఉన్నారు. ముడుపుల కోసమే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు" అని విమర్శించారు. ఈ విషయాలను ఆధారాలతో సహా బయట పెట్టింది తానేనని చెప్పారు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పట్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరిపించానని బండి సంజయ్ గుర్తు చేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ పాత్ర పూర్తిగా ద్రోహపూరితమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వెలుగులోకి వస్తున్న అక్రమాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని లేవనెత్తుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం స్కాం నుంచి తప్పించుకునేందుకే కొత్త ఇష్యూ తీసుకొచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ కుటుంబం మొత్తం తెలంగాణకు భారంగా మారిందని బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ కుమారుడు కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం" అని స్పష్టం చేశారు. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యల్ని కూడా బండి సంజయ్ తప్పుబట్టారు. "ఎవరి మీద విమర్శలు చేసినా మాటల తీరులో సంయమనం ఉండాలి. రేవంత్‌రెడ్డి మాట్లాడిన భాష సరైనది కాదు. ఇలాంటి మాటలు చివరకు ఆయన్నే నష్టపరుస్తాయి" అని సూచించారు. హిందూ ధర్మం ప్రతి వ్యక్తి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందని తెలిపారు. గతంలో కేసీఆర్ అనుచితంగా మాట్లాడినప్పుడు తాము ఖండించామని, ఇప్పుడు సీఎం రేవంత్ కూడా తన మాటలపై పునరాలోచన చేసుకోవాలని సూచించారు.

# ఇప్పట్లో రైతు భరోసా లేదు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో సాగవుతున్న పంట భూములను ఉపగ్రహ చిత్రాల ద్వారా ఖచ్చితంగా గుర్తించి, దాని ఆధారంగా రైతు భరోసా పథకం అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఉపగ్రహ చిత్రాల క్రోడీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాతే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ... యాసంగిలో వాస్తవంగా సాగు చేస్తున్న భూములనే గుర్తించి రైతులకు న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకే ఉపగ్రహ చిత్రాల ఆధారంగా భూముల గుర్తింపు పూర్తయ్యే వరకు రైతు భరోసా నిధుల పంపిణీ ఉండదని తెలిపారు. జనవరి నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని తిరిగి ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ యాంత్రీకరణ పథకానికి రాష్ట్ర వాటా నిధులు సమకూర్చి, రైతులకు రాయితీపై యంత్రాలు, పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు జనవరి మొదటి వారంలో మండలాల వారీగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయాలని మంత్రి సూచించారు. రైతులకు అందుతున్న రాయితీలు, యాంత్రీకరణ పథక దరఖాస్తులు, యూరియా యాప్ అమలు వంటి అంశాలపై ప్రత్యక్షంగా అభిప్రాయాలు సేకరించాలని చెప్పారు. ప్రస్తుతం ఐదు జిల్లాల్లో యూరియా యాప్ విజయవంతంగా అమలవుతోందని మంత్రి తెలిపారు. త్వరలోనే ఈ యాప్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. అయితే, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాల కారణంగా యాప్ అమలులో లేని జిల్లాల్లో కొంతమంది రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని, రైతులెవరూ అనవసర భయాందోళనలకు గురికావద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసమే ప్రతి నిర్ణయం తీసుకుంటోందని, ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు.

# దానం రాజకీయ విలువలు హాస్యాస్పదం: చింతల



హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన "దానం ఎక్కడుంటే గెలుపు అక్కడే" వ్యాఖ్యలపై రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. ఈ వ్యాఖ్యలకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఘాటుగా స్పందిస్తూ, దానం రాజకీయ ప్రస్థానాన్ని ఎద్దేవా చేశారు. అధికారం ఉన్న చోటుకు మకాం మార్చడమే దానం రాజకీయ స్టైల్ అని, అది ప్రజలందరికీ బాగా తెలిసిన విషయమని అన్నారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి, ఆ వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరిన దానం నాగేందర్ ఇప్పుడు నైతికత, రాజకీయ విలువలపై మాట్లాడటం హాస్యాస్పదమని చింతల మండిపడ్డారు. ప్రజల తీర్పుతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత, ఎన్నిసార్లు నిజంగా ప్రజల మధ్యకు వచ్చారని ఆయన ప్రశ్నించారు. మాటలకే పరిమితమై, పనిలో మాత్రం ప్రజలకు కనిపించలేదని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక అనివార్యమని చింతల స్పష్టం చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అధికార బలంతో రాజకీయాలు నడిపించవచ్చని అనుకుంటే అది పొరపాటేనని, ప్రజలే అసలు తీర్పు చెబుతారని వ్యాఖ్యానించారు. అభివృద్ధి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 300 డివిజన్లలో గెలుస్తామని కలలు కంటోందని చింతల ఎద్దేవా చేశారు. అవి పగటి కలలేనని, వాటికి ప్రజలే సరైన సమాధానం చెబుతారని స్పష్టం చేశారు.



# తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

### జయేశ్ రంజన్‌కు కీలక శాఖ కేటాయింపు

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): తెలంగాణలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మెట్రో పాలిటన్ ఏరియా ప్రత్యేక సీఎస్‌గా జయేశ్ రంజన్‌ను నియమించింది. పర్యాటక శాఖ ప్రత్యేక సీఎస్‌గానూ కొనసాగుతారు. సిరిసిల్ల కలెక్టర్‌గా ఉన్న హరితను టీజీపీఎస్సీ కార్యదర్శిగా బదిలీ చేసింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవ్‌రావ్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా అపూర్వ చౌహాన్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌గా సందీప్ సుల్తానియా, చార్మినార్ జోనల్ కమిషనర్‌గా ఎస్. శ్రీనివాస్‌రెడ్డి, గోల్కొండ జోనల్ కమిషనర్‌గా జి.ముకుంద్‌రెడ్డి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా ప్రియాంక, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంతి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌గా ఎన్. రవి కిరణ్, శంషాబాద్ జోనల్ కమిషనర్‌గా కె.చంద్రకళ, ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్‌గా హేమంత్ కేశవ్ పాటిల్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్‌గా సంచిత్ గంగ్వార్, ఉప్పల్ జోన్ కమిషనర్‌గా రాధికా గుప్తాను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ సిరిసిల్ల కలెక్టర్‌గా గరిమా అగర్వాల్ కొనసాగుతారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఇ.వి. నర్సింహారెడ్డిని ప్రభుత్వం నియమించింది.

# నైజీరియాలో మృత్యుఘోష

### మసీదులో బాంబు పేలుడు

### ప్రార్థనల్లో ఉన్న 10 మంది మృతి!

బోర్నో: పశ్చిమ ఆఫ్రికా దేశమైన నైజీరియాలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. బోర్నో రాష్ట్ర రాజధాని మైదుగురిలోని ఒక మసీదులో బుధవారం సాయంత్రం ప్రార్థనల సమయంలో భీకర బాంబు పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో కనీసం 10 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. గంబోరు మార్కెట్ ప్రాంతంలోని రద్దీగా ఉండే మసీదులో ఈ పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా హాహాకారాలు మిన్నంటాయి. సాయంత్రం వేళ ముస్లింలు పెద్ద సంఖ్యలో మసీదుకు చేరుకుని ప్రార్థనల్లో నిమగ్నమై ఉండగా ఈ పేలుడు జరిగింది. మసీదు లోపల ముందే అమర్చిన బాంబు పేలి ఉండవచ్చని లేదా ఆత్మాహుతి దాడి జరిగి ఉండవచ్చని స్థానిక మిలీషియా నాయకులు అనుమానిస్తున్నారు. పేలుడు ధాటికి మసీదు శిథిలాలు భక్తులపై పడటంతో పాటు దట్టమైన పొగ కమ్మేయడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగినట్లు సమాచారం. ఈ దాడులకు సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించనప్పటికీ, ఈ ప్రాంతంలో బలంగా ఉన్న 'బోకో హరామ్' లేదా ఐసిస్ గ్రూపుల పనే అయి ఉంటుందని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. 2009 నుంచి నైజీరియాలో ఇస్లామిక్ రాజ్య స్థాపన లక్ష్యంగా సాగుతున్న ఈ ఉగ్రవాద పోరులో ఇప్పటివరకు సుమారు 40 వేల మంది ప్రాణాలు కోల్పోగా, 20 లక్షల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. గత కొన్నేళ్లుగా మైదుగురి నగరంలో పెద్దగా దాడులు జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మళ్లీ మసీదునే లక్ష్యంగా చేసుకుని దాడి జరగడం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. నైజీరియా సైన్యం నిరంతర నిఘా పెట్టినప్పటికీ, ఉగ్రవాద గ్రూపులు ఇలాంటి విద్రోహ చర్యలకు పాల్పడుతుండటం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం, ఈ ప్రాంతంలో హింస తగ్గుముఖం పట్టినట్టే కనిపిస్తున్నా, పొరుగు దేశాలైన నైగర్, చాద్‌లకు కూడా ఈ ఉగ్రవాదం వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

# షేక్ హసీనా స్థానం నుంచి ఎన్నికల బరిలో హిందూ నేత

ఢాకా: బంగ్లాదేశ్‌లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రాతినిధ్యం వహించిన గోపాల్‌గంజ్%-%3 నియోజకవర్గం నుంచి హిందూ నేత, న్యాయవాది గోవిందా చంద్ర ప్రామాణిక్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఆయన హిందూ మహాకూటమిలో కీలక సభ్యుడైనా... ఏ పార్టీకి చెందకుండా ప్రజా సమస్యలను స్వేచ్ఛగా లేవనెత్తేందుకే స్వతంత్రంగా బరిలో దిగుతున్నట్లు తెలిపారు. దేశంలో హిందూ జనాభా తగ్గుతుండటం, మైనార్టీలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో హిందూ నేత కీలక స్థానం నుంచి పోటీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫిబ్రవరి 12న ఎన్నికలు జరగనుండగా, హసీనా పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం కారణంగా ఆ పార్టీ ఎన్నికల్లో పాల్గొనలేదని తాత్కాలిక ప్రభుత్వం స్పష్టం చేసింది.




# క్రిస్మస్ వేడుకల్లో ఎల్ రమణ తనయుడు

జగిత్యాల టౌన్, డిసెంబర్ 25 (ఈవార్తలు): క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ ఎల్ రమణ తనయుడు కార్తికేయ పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలుచేశారు. ధరూర్ క్యాంప్ క్రిస్ట్ చర్చ్, చింతకుంట వాడలోని హెబ్రాన్ చర్చ్, గాంధీనగర్ లోని బేతియల్ చర్చ్,మిషన్ కాంపౌండ్ సీఎస్ఐ చర్చ్, గోవింద్ పల్లెలోని యేసురక్తం చర్చిలలో (జీసస్ ప్రార్థన మందిరంలో) పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయ్యాల మల్ రెడ్డి, కోరుకంటి రాము, వనమాల నిరంజన్, గడ్డం లక్ష్మీపతి, వెంకటేశ్వర్ రావు, బండపెల్లి మల్లీశ్వరి నర్సయ్య, గంగిపెల్లి వేణుమాధవ్, గంగిపెల్లి, శేఖర్, పెండం చిన్న గంగాధర్, చెట్టే రమేశ్, నక్క గంగాధర్, నీలి ప్రతాప్, ఎలామాద్రి కిశోర్, చెని తిరుపతి, నకుమల్ల గోపాల్, రాగుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# వాజ్‌పేయికి ఏసీఎస్ రాజు నివాళి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 25 (ఈవార్తలు): వాజ్‌పేయి జయంతి సందర్భంగా జగిత్యాల చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, బీజేపీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అటల్ జీ దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథ%శీ%, వేముల పోచమల్లు, నరేందులు శ్రీనివాస్, చిట్ల గంగాధర్, రామచంద్రం, వేముల దేవరాజం, కొత్తకొండ బాలయ్య, ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, గడాసు భూమయ్య, ఏ రాజన్న, పులి శ్రీధర్, నారెందుల్ శ్రీనివాస్, కస్తూరి రాజు, గడ్డమీద గంగాధర్, పడపట్టి వీరన్న, షీలా గంగాధర్, కట్లకుంట సత్యనారాయణ, భోగ దేవయ్య, సిరిపురం గంగారాం తదితరులు పాల్గొన్నారు.



# బీఎంఎస్ తెలంగాణ ఆఫీస్ ప్రారంభం

**ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబాలే**

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యాలయం దత్తోపంత్ తేంగ్డీ భవన్‌ను ఆరెస్సెసన్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబాలే ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఆర్టీసీ కల్యాణ మండపంలో కార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. దత్తాత్రేయ హొసబాలే మాట్లాడుతూ, తెలంగాణలోని బీఎంఎస్ కార్యకర్తల నిరంతర శ్రమ, త్యాగం, కృషి ఫలితంగానే నూతన కార్యాలయం సాకారమైందని అన్నారు. 'కార్యాలయం అంటే కార్యానికి ఆలయం. దేశహితం, కర్మగారహితం, కార్మికహితం అనే సిద్ధాంతాల ప్రకారం బి.ఎం.ఎస్ పనిచేస్తోంది. ఇది కేవలం సంఘం కాదు.. దేశ సంక్షేమానికి అంకితమైన ఉద్యమం' అని తెలిపారు. సదస్సునలో ఆరెస్సెస్ కార్యకారిణి సభ్యుడు బాగయ్య, బీఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు హిరణ్మయి పాండ్యా, ప్రధాన కార్యదర్శి రవీంద్ర హింతే, ఉపాధ్యక్షుడు సుంకరి మల్లేశం, సంఘటన కార్యదర్శి బీ సురేంద్రన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ రామ్ రెడ్డి, పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కే. లక్ష్మారెడ్డి, జాతీయ నాయకులు సురేంద్ర పాండే, దినేష్ మిశ్రా, సాజీ నారాయణ్, రవిశంకర్ అల్లూరి, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.



# వాదనలు లేక దూషణలు

**సీఎం రేవంత్‌పై సబిత ఆగ్రహం**

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఈవార్తలు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు ఆయన పదవీకే కళంకం తెచ్చేవిగా ఉన్నాయని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆమె గురువారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచంగా ఉన్నాయని తీవ్ర విమర్శలు గుప్పించారు. వాదనలో పసలేనప్పుడు, నిజాలు చెప్పే దమ్ము, ధైర్యం లేనప్పుడు, దిక్కుమాలిన వ్యక్తిగత దూషణలు మాత్రమే వస్తాయని తెలిపారు. పాలన చేతకాక, రియల్ ఎస్టేట్ ప్రమోటర్‌గా, ప్రజా సమస్యలపై దృష్టి లేనప్పుడు, ఇచ్చిన హామీల అమలు చేయకుండా, ప్రతిపక్షానికి ప్రజాధారణ పెరుగుతుంటే తట్టుకోలేక, ప్రజల నిలదీతకు సమాధానం చెప్పలేక, సర్పంచ్ ఎన్నికల్లో చతికిల పడినపుడు వచ్చేవి ఇలాంటి పనికిమాలిన మాటలే అని తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి అసభ్య, అప్రజాస్వామిక రాక్షస భాషను, చిల్లర చేష్టలను, వెకిలి వేషాలను తెలంగాణ సమాజం సునిశితంగా గమనిస్తోందని అన్నారు. అహంకారం పెరిగిపోయి, దిగజారి ప్రవర్తిస్తున్న రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు క్షమించరని తగిన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. కేసీఆర్ శిఖరం లాంటి వారు.. ఇంకో వంద మంది మీ లాంటోళ్ళు వచ్చి అరిచినా కేసీఆర్ చరిత్ర చెక్కు చెదరదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన నిలిచి ఉంటారని, కేసీఆర్ సుదీర్ఘ రాజకీయంలో వరుస విజయాలు సాధిస్తూ, తనని తాను తగ్గించుకొని, వ్యవస్థను హెచ్చించుకుంటూ ముందు నడిచారు కాబట్టే, వ్యవస్థ కూడా ఆయన పోరాటానికి తలొంచి ఈ రాష్ట్రం ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు, అదే రాష్ట్రంలో కేసీఆర్‌ని అవమానించి చిన్నదిగా చేసి చూపించాలన్న మీ ప్రయత్నమే మిమ్మల్ని పాతాళానికి తొక్కుతుంది ముఖ్యమంత్రి అంటూ హితవు పలికారు.

**3 రోజులపాటు శ్రీవాణి**


# ఆఫ్‌లైన్ టికెట్ల జారీ రద్దు




తిరుమల, డిసెంబర్ 25 (ఈవార్తలు): తిరుమల తిరుపతి దేవస్థానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వారాంతపు సెలవుల నేపథ్యంలో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు పోటెత్తారు. ఈ క్రమంలో తిరుమల తిరుపతి దేస్థఆనం కీలక నిర్ణయం తీసుకుంది. మూడు రోజులపాటు శ్రీవాణి ఆఫ్‌లైన్ టికెట్లు జారీని రద్దు చేసింది. డిసెంబర్ 27, 28, 29వ తేదిలకు (శని, ఆది, సోమవారం) సంబంధించి శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్ల జారీని రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది. తిరుమలలో నెలకొన్న అనూహ్య రద్దీ కారణంగా డిసెంబర్ 27, 28, 29వ తేదిలకు (శని, ఆది, సోమవారం) సంబంధించి శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్ల జారీని టీటీడీ రద్దు చేసింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవాణి దర్శన టికెట్ల కౌంటర్‌లో తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి ఆఫ్ లైన్ టికెట్లు జారీ చేయబడవు అని తెలిపింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని దర్శన ప్రణాళికలను రూపొందించికోవాలని ఈ సందర్భంగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది. ఇకపోతే వారాంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలకు భారీగా భక్తులు తరలివచ్చారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్లలోకి చేరుకున్నారు.మొదట %టూణ% టోకెన్స్ జారీ పూర్తి కావడంతో భక్తులు ఒక్కసారిగా దివ్య దర్శన టోకెన్లకు ఎగబడ్డారు.ఈ క్రమంలో విధుల్లో ఉన్న పోలీస్, టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై క్యూ లైన్ లలో పరిస్థితిని అదుపు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అని తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ప్రకటనలో పేర్కొంది. తిరుమలలోని శ్రీవారి లడ్డూల విక్రయ కేంద్రంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వయంగా కౌంటర్ వద్దకు వెళ్లి లడ్డూల జారీ విధానాన్ని, సిబ్బంది పనితీరు, లడ్డూ బరువును తనిఖీ చేశారు. అనంతరం లడ్డూ కౌంటర్‌లోని కియోస్క్ యంత్రం వద్ద దర్శనం కాని భక్తులకు ఆధార్ నమోదు ద్వారా యూపీఐ చెల్లింపు చేసి లడ్డూలు పొందే విధానాన్ని పరిశీలించి భక్తుల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత బూందీ పోటుకు వెళ్లి బూందీ తయారీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించడంలో భాగంగా లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు.

# జమ్మికుంటకు సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్షం**



కరీంనగర్, డిసెంబర్ 25 (ఈవార్తలు): తెలంగాణలోని జమ్మికుంటకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌కు ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి బండి సంజయ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. జమ్మికుంట... బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిసతున్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గంలో భాగమనే సంగతి తెలిసిందే. వివరాలు... కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా పథకం కింద జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌కు ఆమోదం తెలిపింది. యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ రూ. 6.5 కోట్లు మంజూరు చేయనుంది. ఇందులో భాగంగా జమ్మికుంటలో వరల్డ్ అథ్లెటిక్స్ ప్రమాణాలకు అనుగుణంగా 400 మీటర్ల, 4 లైన్ల సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. తద్వారా ఉత్తర తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. గ్రామీణ ప్రతిభ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పోటీపడేందుకు కొత్త వేదిక దొరుకుతుందని పేర్కొంది. అలాగే ఖేలో ఇండియా ద్వారా క్రీడలను గ్రామ స్థాయికి చేర్చాలనే ప్రధాని మోదీ మాటలకు జమ్మికుంట ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. కేంద్ర మార్గదర్శకాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సింథటిక్ ట్రాక్ ను నిర్మించి సాధ్యమైనంత త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, భవిష్యత్ ఛాంపియన్లను తయారుచేయడం అనేది తమ నిబద్ధత అని బండి సంజయ్ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, బండి సంజయ్ బుధవారం రోజున కరీంనగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. నూతన ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధిపై దృష్టిసారించడంతో పాటు తగాదాలకు తావివ్వకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, ప్రజలకు సేవ చేయడంపై దృష్టి పెట్టాలని అన్నారు. బీజేపీ సర్పంచులు ఉన్న గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం, ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు కూడా త్వరలో అందించనున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవల కోసం ఇప్పటికే అత్యాధునిక వైద్య పరికరాలు అందించడం జరిగిందని తెలిపారు. కాబట్టి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చెప్పారు.



# పులివెందుల చర్చిలో జగన్ ప్రార్థనలు

పులివెందుల, డిసెంబర్ 25 (ఈవార్తలు): క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలో సందడి చేశారు. గురువారం ఉదయం స్థానిక సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య వైఎస్ భారతి రెడ్డితో కలిసి చర్చికి చేరుకున్నారు. వారితో పాటు మరికొందరు కుటుంబ సభ్యులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జగన్ చర్చి వెలుపల వేచి ఉన్న అభిమానులు, స్థానికులకు అభివాదం చేస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. జగన్ పర్యటన సందర్భంగా పులివెందులకు వైసీపీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చర్చి పరిసరాల్లో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కంబోడియా సైబర్ ముఠా గుట్టురట్టు

విశాఖపట్నం, డిసెంబర్ 25 (ఈవార్తలు: కంబోడియా నుంచి సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠా నెట్ వర్క్ ను ఏపీ సీఐడీ పోలీసులు ఛేదించారు. ఏపీలోని విశాఖపట్నంతో పాటు బెంగాల్, ఒడిశా కేంద్రంగా నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు చెందిన నేరస్తుడిని పశ్చిమ బెంగాల్ లో అరెస్టు చేశారు. డైరెక్టరేట్ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు సీఐడీ అధికారులు వెల్లడించారు. నిందితుడి దగ్గరి నుంచి 1400 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విశాఖపట్నం, బెంగాల్, ఒడిశాలలో సిమ్ బాక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.


# ఏపీ హైకోర్టులో టీటీడీకి భారీ ఊరట

తిరుపతి, డిసెంబర్ 25 (ఈవార్తలు): తిరుపతి మండలం పేరూరు గ్రామ పరిధిలో టీటీడీకి చెందిన భూమిని పరస్పర భూమార్పిడి విధానంలో పర్యాటక శాఖకు కేటాయించి, అనంతరం దానిని ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన 'స్వర' హొటల్ నిర్మాణానికి ఇచ్చిన వ్యవహారంలో హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ మేరకు దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది. టీటీడీ-పర్యాటక శాఖ మధ్య జరిగిన భూమార్పిడిని రద్దు చేయాలని, స్వర హొటల్స్‌కు భూమి కేటాయింపుపై జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ తిరు క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ టీటీడీ నుంచి పర్యాటక శాఖ తీసుకున్న భూమిలో స్వర్ణ హొటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, భక్తుల కోసం చేపట్టాల్సిన ప్రాజెక్ట్‌ను టీటీడీ వేరే ప్రాంతానికి మార్చిందన్న కారణంతో మాత్రమే భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమని స్పష్టం చేస్తూ పిల్‌ను తోసిపుచ్చింది. దీంతో టీటీడీకి హైకోర్టులో భారీ ఊరట లభించినట్లయింది.

# అమరావతిలో హైకోర్టు పనులు మొదలు

అమరావతి, డిసెంబర్ 25 (ఈవార్తలు): ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నూతన, శాశ్వత భవన నిర్మాణ పనులను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. 2027 నాటికి ఈ ఐకానిక్ భవనాన్ని పూర్తి చేయడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాఫ్ట్ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి మంత్రి నారాయణ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైకోర్టు భవనాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు బేస్‌మెంట్ అంతస్తులు, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో 7 అంతస్తులతో ఈ నిర్మాణం ఉంటుందని వివరించారు. సుమారు 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 52 కోర్టు హాళ్లతో ఈ భవనాన్ని డిజైన్ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ భారీ నిర్మాణం కోసం దాదాపు 45 వేల టన్నుల స్టీల్‌ను వినియోగిస్తున్నట్లు చెప్పారు. హైకోర్టు పనులు ప్రారంభం కావడం రాజధాని నిర్మాణంలో ఒక చారిత్రక ఘట్టమని మంత్రి నారాయణ అభివర్ణించారు.

# తిరుమలలో ఆరెస్సెస్ చీఫ్



తిరుమల, డిసెంబర్ 25 (ఈవార్తలు): ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తిరుమలలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని సందర్శించి శ్రీవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మోహన్ భగవత్‌తో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి కూడా అన్నప్రసాదం స్వీకరించారు. తిరుమలలో ఆర్ఎస్ఎస్ చీఫ్ పర్యటన సందర్భంగా టీటీడీ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ పరిసరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అన్నప్రసాద కేంద్రంలో శ్రీవారి సేవల నిర్వహణ తీరును భగవత్ ఆసక్తిగా పరిశీలించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, రేపు ఉదయం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ శ్రీవారి సేవలో పాల్గొననున్నారు. స్వామివారి దర్శనం చేసుకునే అవకాశం ఉందని టీటీడీ వర్గాలు వెల్లడించాయి. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తిరుమల పర్యటన నేపథ్యంలో భక్తుల్లో ఆసక్తి నెలకొంది.



# కట్నంగా పాకిస్థాన్‌ను అడిగారు!

**అదీ వాజ్‌పేయి వాక్చాతుర్యం**

**వాజ్‌పేయి జయంతి కార్యక్రమంలో రాజ్‌నాథ్**

న్యూఢిల్లీ: మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాజ్‌పేయికి సంబంధించిన ఒక సంఘటనను గుర్తు చేసుకున్నారు. పాకిస్థాన్ మహిళ నుంచి ఊహించని ప్రతిపాదన ఎదురుకాగా, ఆయన చెప్పిన సమాధానం ఆమె నోరు మూయించిందని తెలిపారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకసారి వాజ్‌పేయి పాకిస్థాన్ పర్యటనకు వెళ్లారని, ఆయన ప్రసంగాలకు ఒక మహిళ ఆకర్షితురాలైందని తెలిపారు. వెంటనే వాజ్‌పేయి వద్దకు వచ్చి 'నన్ను పెళ్లి చేసుకుంటారా? అందుకు బదులుగా కశ్మీర్‌ను ఇస్తారా?' అని అడిగిందని, దానికి వాజ్‌పేయి ఇచ్చిన సమాధానం ఆమెను షాక్‌కు గురి చేసిందని అన్నారు. "నేను నిన్ను పెళ్లి చేసుకోవడానికి సిద్ధమే, కానీ కట్నం కింద పాకిస్థాన్ కావాలి" అని వాజ్‌పేయి సమాధానం చెప్పారని, ఆయన వాక్చాతుర్యానికి ఆశ్చర్యపోవడం ఆమె వంతయిందని గుర్తు చేసుకున్నారు. వాజ్‌పేయి చాలా అద్భుతంగా ప్రసంగించేవారని, రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు ఎన్నడూ గీత దాటకుండా వ్యవహరించేవారని అన్నారు. బీజేపీ విస్తరణను చూసి ఆయన ఎంతగానో మురిసిపోయారని తెలిపారు. బీజేపీ ఎదుగుతున్న కొద్దీ, తన కుటుంబం పెద్దవుతోందని ఆనందం వ్యక్తం చేసేవారని అన్నారు.

# కే-4 క్షిపణి పరీక్ష విజయవంతం



న్యూఢిల్లీ: భారత్ మరో కీలక క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న కే-4 క్షిపణిని జలాంతర్గామి నుంచి ప్రయోగించింది. సుమారు 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే న్యూక్లియర్ మిస్సైల్‌ను న్యూక్లియర్ సబ్‌మెరైన్ నుంచి పరీక్షించారు. ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి కే-4 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించారు. విశాఖపట్నం తీరంలోని బంగాళాఖాతంలో అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాట్ నుంచి ఈ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. కాగా, గత ఏడాది ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి తొలిసారి కే-4 క్షిపణిని పరీక్షించారు. తాజాగా రెండోసారి ఈ మిస్సైల్ టెస్ట్ నిర్వహించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కే-4 క్షిపణిని అభివృద్ధి చేసింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాముల్లో మోహరించేందుకు ఈ క్షిపణులను పరీక్షిస్తున్నారు.



# హెలికాప్టర్ కూలి ఐదుగురి మృతి

**కిలిమంజారో పర్వతంపై విషాదం**

జోహెన్నెస్‌బర్గ్: టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాటకులను రక్షించేందుకు వెళ్లిన హెలికాప్టర్ బరాఫు క్యాంప్ వద్ద కూలిపోయింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు టాంజానియా సివిల్ ఏవియేషన్ అథారిటీ (%ఙజూూ%) ఇవాళ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన పర్యాటకులు, ఒక జింబాబ్వే పైలట్, ఒక టాంజానియా డాక్టర్, మరో స్థానిక పర్వత గైడ్ ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. టాంజానియాకు చెందిన ఒక సంస్థకు చెందిన ఎయిర్‌బస్ %ఎ%125 హెలికాప్టర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు కిలిమంజారో ప్రాంతీయ పోలీస్ కమాండర్ సైమన్ మైగ్వా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన పర్వతమైన కిలిమంజారో, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, పర్వతారోహకులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టాంజానియా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే కిలిమంజారో పర్వతంపై కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికారులు ప్రకటించారు. పర్యాటకులు సులభంగా పర్వత ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.



# భారత్‌కు బంగ్లా పరిస్థితి రావొద్దు

**ఆధ్యాత్మిక గురువు ధీరేంద్ర శాస్త్రి**

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు ధీరేంద్ర శాస్త్రి భారతదేశంలోని హిందువులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో బంగ్లాదేశ్ వంటి పరిస్థితి తలెత్తకుండా నివారించడానికి సమిష్టిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు మనకు ఒక హెచ్చరిక లాంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, "భారత ప్రజలకు నేను ఒక సందేశం ఇవ్వదలుచుకున్నాను. మన దేశంలో బంగ్లాదేశ్ లాంటి దుస్థితి రాకూడదనుకుంటే ఇది సరైన సమయం. నేడు హిందువులంతా ఐక్యంగా ఉండకపోతే, ఛత్తీస్‌గఢ్ రోడ్లు సైతం బంగ్లాదేశ్‌లో ఉన్నటువంటి పరిస్థితులను చూసే రోజు ఎంతో దూరంలో లేదు" అని హెచ్చరించారు. మరో ఆధ్యాత్మిక గురువు జగద్గురు రాంభద్రాచార్య కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి దారుణాలపై ప్రజలు మౌనంగా ఉండకూడదని ఆయన సూచించారు. "మనం ఇకపై మౌనంగా ఉండకూడదు. హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి, ఈ దారుణాలకు గట్టిగా ప్రతిస్పందించాలి" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసకు సంబంధించి ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హదీ మరణం తరువాత బంగ్లాదేశ్‌లో అశాంతి నెలకొన్న విషయం తెలిసిందే.

# ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

**నక్సలిజం అంతానికి ముందడుగు: అమిత్ షా**

భువనేశ్వర్: ఒడిశాలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కందమాల్ జిల్లాలో జరిగిన ఈ ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో ఒక మహిళ కూడా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కందమాల్ జిల్లాలోని గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్టు భద్రతా బలగాలకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు, ప్రత్యేక బలగాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఓ చోట మావోయిస్టులు తారసపడటంతో లొంగిపోవాలని బలగాలు హెచ్చరించాయి. అయితే, మావోయిస్టులు కాల్పులకు తెగబడటంతో భద్రతా దళాలు ఆత్మరక్షణ కోసం ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు అక్కడికక్కడే చనిపోయారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన బలగాలు ఒక రివాల్వర్, పాయింట్ 303 రైఫిల్, ఒక వాకీ-టాకీ సెట్‌ను స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందిస్తూ.. ఇది నక్సలిజం అంతానికి మరో కీలక అడుగు అని వ్యాఖ్యానించారు. 2026 నాటికి దేశం మొత్తాన్ని నక్సలిజం నుంచి పూర్తిగా విముక్తం చేస్తామని తెలిపారు. ఒడిశాను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. భద్రతా బలగాల ఆపరేషన్లు మరింత తీవ్రతరం అవుతాయని స్పష్టం చేశారు.



# నా డీఎన్ఏతో పుట్టే పిల్లలందరూ వారసులే!

**ఐవీఎఫ్ ఖర్చులు భరిస్తా: టెలిగ్రామ్ ఫౌండర్**



మాస్కో: ప్రముఖ మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, రష్యన్ బిలియనీర్ పావెల్ డ్యూరోవ్ (41) ఒక సంచలన ఆఫర్‌తో ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. తన వీర్య కణాలను ఉపయోగించి గర్భం దాల్చాలనుకునే మహిళలకు ఐవీఎఫ్ ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని ఆయన ప్రకటించారు. అంతేకాదు, అలా పుట్టిన పిల్లలందరికీ తన 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 1.4 లక్షల కోట్లు) ఆస్తిలో సమాన వాటా ఇస్తానని వాగ్దానం చేశారు. వివరాల్లోకి వెళితే.. 37 ఏళ్లలోపు వయసున్న అవివాహిత మహిళలు ఈ ఆఫర్‌కు అర్హులు. మాస్కోలోని ఆల్ట్రావిటా క్లినిక్‌లో పావెల్ డ్యూరోవ్ గతంలో దానం చేసిన వీర్యకణాలు నిల్వ ఉన్నాయి. అక్కడికి వచ్చే మహిళలకు అయ్యే ఐవీఎఫ్ ఖర్చులను డ్యూరోవ్ పూర్తిగా భరించనున్నారు. ఇప్పటికే ఆయనకు స్పెర్మ్ డొనేషన్ ద్వారా 12 దేశాల్లో 100 మందికి పైగా పిల్లలు, ముగ్గురు భాగస్వాముల ద్వారా మరో ఆరుగురు సంతానం ఉన్నారు. గత జులైలో తన టెలిగ్రామ్ పోస్టులో దురోవ్ ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "నా స్పెర్మ్ దానం వందలాది జంటలకు తల్లిదండ్రులయ్యేందుకు సహాయపడింది. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన స్పెర్మ్ కొరత తీవ్ర సమస్యగా మారింది. ఈ సమస్యను తగ్గించడంలో నేను నా వంతు పాత్ర పోషించినందుకు గర్వపడుతున్నాను," అని రాశారు. లెక్స్ ఫ్రిడ్‌మ్యాన్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, "నా డీఎన్ఏతో సంబంధం ఉందని నిరూపించుకోగలిగితే, 30 ఏళ్ల తర్వాత నా ఆస్తిలో వారికి వాటా లభిస్తుంది" అని దురోవ్ స్పష్టం చేశారు. ఫ్రాన్స్‌కు చెందిన 'లీ పాయింట్' మ్యాగజైన్‌తో మాట్లాడుతూ, "నా పిల్లల మధ్య నేను ఎలాంటి వ్యత్యాసం చూపను" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో తన పిల్లలందరూ ఒకరినొకరు కలుసుకుని, సంబంధాలు ఏర్పరచుకునేందుకు వీలుగా తన డీఎన్ఏను 'ఓపెన్ సోర్స్' చేయాలనే ప్రణాళికలో ఉన్నట్లు కూడా ఆయన వెల్లడించారు. దురోవ్ ఆఫర్‌తో మాస్కోలోని ఆల్ట్రావిటా క్లినిక్‌కు మహిళల నుంచి భారీ స్పందన వస్తోంది. ముఖ్యంగా 37 ఏళ్లలోపు వయసున్న, పెళ్లికాని మహిళలకు ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారు. గత ఏడాది ఈ క్లినిక్ దురోవ్ స్పెర్మ్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించగా, ఉన్నత విద్యావంతులు, ఆరోగ్యవంతులైన డజన్ల కొద్దీ మహిళలు దరఖాస్తు చేసుకున్నారు. ఆ క్లినిక్‌లోని ఒక మాజీ వైద్యుడు మాట్లాడుతూ, "వచ్చే మహిళలంతా ఎంతో ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఉండేవారు. వారు తమ బిడ్డకు ఒక నిర్దిష్టమైన, ఉన్నతమైన వ్యక్తి తండ్రి కావాలని ఆకాంక్షించేవారు" అని తెలిపారు.

# కార్యకర్తగానే నాకు సంతృప్తి

**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే**

బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ఎప్పుడూ ప్రసంగాలకు పరిమితం కాలేదని, పార్టీ కోసం, పార్టీ అప్పగించిన ప్రతి పనిని చేశానని అన్నారు. "వేదిక మీదకు వచ్చి ప్రసంగం చేసి నా పని అయిపోయిందని ఇంటికి వెళ్లలేదు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో చేశాను"



అని ఆయన స్పష్టం చేశారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగానే ఉండటానికి ఇష్టపడతానని డి.కె.శివకుమార్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఏ పదవిలో ఉన్నప్పటికీ మొదట పార్టీ కార్యకర్తనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తాను కార్యకర్తగా, పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ జెండా ఏర్పాటు చేశానని, పోస్టర్లు అతికించానని, చెత్తను ఊడ్చానని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఏం చెబితే అది చేశానని అన్నారు. మీరు పార్టీకి చేసిన పనికి ప్రతిఫలంగా ఏం ఆశిస్తున్నారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తాను చెప్పేది వినాలని, ప్రతి ప్రశ్నకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీలోని అంతర్గత విషయాలను రాష్ట్రస్థాయిలోనే పరిష్కరించుకోవాలని ఖర్గే చెప్పారని, అగ్ర నాయకులు తమకు అలాంటి మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటారని అన్నారు. మరోసారి ఢిల్లీకి వెళ్లే ఆలోచన తనకు లేదని, పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వస్తే మాత్రం వెళతానని ఆయన తెలిపారు. ఖర్గేతో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చించలేదని శివకుమార్ స్పష్టం చేశారు. అలాంటి విషయాలు చర్చించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తాను పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

# బంధుప్రీతికి 2014లోనే పాతర: మోదీ



న్యూఢిల్లీ: ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014 లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014 కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014 కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా డెలివరీ వర్కర్ల సమ్మె

**ఈ నెల 31న నిరసన కార్యక్రమాలు**

**ఆదాయం, పనిభద్రత లేకపోవడంపై ఆందోళన**

**'10 నిమిషాల డెలివరీ' విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్**

న్యూఢిల్లీ: ప్రముఖ ఈ-కామర్స్, ఫుడ్ డెలివరీ, హోమ్ సర్వీస్ ప్లాట్‌ఫామ్‌లకు చెందిన డెలివరీ, గిగ్ వర్కర్లు దేశవ్యాప్తంగా సమ్మె బాట పట్టారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, బ్లింకిట్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు గురువారం, ఈ నెల 31న నిరసనల్లో పాల్గొంటున్నారు. క్షీణిస్తున్న పని పరిస్థితులు, సరైన వేతనాలు లేకపోవడం, భద్రత, సామాజిక భద్రత కల్పించకపోవడాన్ని నిరసిస్తూ వారు ఈ సమ్మెకు పిలుపునిచ్చారు. పండుగల సీజన్‌లో డెలివరీ వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే తమను కంపెనీలు దోపిడీ చేస్తున్నాయని కార్మిక సంఘాలు ఆరోపించాయి. "ఎక్కువ గంటలు పనిచేయించుకోవడం, సంపాదన తగ్గిపోవడం, అశాస్త్రీయ డెలివరీ టార్గెట్లు, అకారణంగా ఐడీలను బ్లాక్ చేయడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి




సమస్యలతో డెలివరీ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్-బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ (ఐఎఫ్ఏటీ) సంయుక్త ప్రకటనలో తెలిపాయి.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవే..**

పారదర్శకమైన వేతన విధానం అమలు చేయడంతో పాటు, వివాదాస్పదమైన "10 నిమిషాల డెలివరీ" మోడల్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఎలాంటి విచారణ లేకుండా ఐడీలను బ్లాక్ చేయడాన్ని ఆపాలని, భద్రతా పరికరాలు అందించాలని కోరుతున్నారు. వివక్ష లేకుండా పని కేటాయించాలని, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని, ప్లాట్‌ఫామ్ కంపెనీల కార్యకలాపాలను నియంత్రించాలని టీజీపీడబ్ల్యూయూ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ కోరారు. "కంపెనీలు కార్మికుల జీవితాలతో ఆడుకుంటూ లాభాలు ఆర్జిస్తుంటే ప్రభుత్వాలు ప్రేక్షకపాత్ర వహించవద్దు. న్యాయం, గౌరవం, జవాబుదారీతనం కోసమే ఈ సమ్మె చేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.

# అవామీ లీగ్‌పై బంగ్లాదేశ్‌లో నిషేధం

ఢాకా: బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాగ్రహానికి జడిసి దేశం విడిచి పారిపోయిన పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. ఈ సందర్భంగా రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

## వయ్యారి చిత్రం




# చాంపియన్.. మనసులు గెలిచాడు




కొన్నిసార్లు కథ కంటే కథనం సినిమాను ముందుకు నడిపిస్తూ ఉంటుంది. ఛాంపియన్ అలాంటి సినిమానే.. ఇదేమీ తెలియని కథ కాదు. గట్టిగా మాట్లాడుకుంటే గ తేడాది వచ్చిన రజాకర్ సినిమాను కాస్త కమర్షియలైజ్ చేసి తీశారు. అందులోనే ఒక మంచి ఎమోషనల్ డ్రైవ్ తీసుకున్నాడు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. ఇండిపెండెన్స్ మూమెంట్ సెటప్. అప్పటి పరిస్థితులు.. నిజాం పాలన.. రజాకార్ల అరాచకాలు.. వీటన్నింటి మధ్యలో ఇంగ్లాండ్ వెళ్లి ఫుట్బాల్ ఆడి జీవితంలో సెటిల్ అవ్వాలనుకునే ఒక యువకుడి కల. వీటన్నింటినీ బాగానే బ్లెండ్ చేశాడు దర్శకుడు ప్రదీప్. కథలోకి వెళ్లడానికి చాలా టైం తీసుకున్నాడు. ఫస్టాఫ్ మొత్తం కాస్త నెమ్మదిగా వెళుతుంది. ఇంటర్వెల్ సీన్ మాత్రం అదిరిపోయింది. ఒక మూడు నాలుగు సీన్స్ ముందు నుంచి దానికోసం ఎమోషన్ సెట్ చేస్తూ వచ్చాడు. అందుకే ఇంటర్వెల్ బాగా పేలింది. అంత హెవీ ఇంటర్వ్యూ చూసిన తర్వాత సెకండ్ ఆఫ్ మళ్లీ కాసేపు స్లో అయింది. కొన్ని సన్నివేశాలు బాగా లాగ్ అనిపించాయి. కాస్త కఠినంగా ఉండి కొన్ని సీన్స్ తీసేసి ఉంటే పేస్ పెరిగేది. ప్రీ క్లైమాక్స్ నుంచి మళ్లీ సినిమా గాడిన పడింది. క్లైమాక్స్ ఎపిసోడ్ కూడా చాలా బాగుంది. ఎమోషన్ వైస్ గా ఛాంపియన్ ఆకట్టుకుంటుంది. టెక్నికల్ గా టాప్ నాచ్ ఈ సినిమా.. ఈ విషయంలో వైజయంతి మూవీస్ ను మెచ్చుకోవాలి. హీరో మార్కెట్ తో పని లేకుండా కథను నమ్మి బడ్జెట్ పెట్టారు వాళ్ళు. రోషన్ చాలా బాగా నటించాడు.. మనోడి తెలంగాణ యాసకు ఫిదా అయిపోతాం. అనస్వర రాజన్ తన పాత్రకు న్యాయం చేసింది. మరో కీలకమైన పాత్రలో నందమూరి కళ్యాణ చక్రవర్తి అద్భుతంగా ఉన్నాడు.. 37 ఏళ్ల తర్వాత ఈయనను స్క్రీన్ మీద చూడడం బాగుంది. మిక్కీ జే మేయర్ సంగీతం సినిమాకు ప్లస్.

**ఓవరాల్‌గా ఛాంపియన్.. మనసులు గెలిచాడు. కమర్షియల్ గా లెట్స్ వెయిట్ అండ్ సీ!**

**సమీక్షకుడు: ప్రవీణ్ కుమార్, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు**

## అరియానా చౌదరి..
# సెలీనా గోమేజ్ లుక్స్



బాలీవుడ్ లో నటవారసుల వెల్లువ ఆగడం లేదు. అంతకంతకు కొత్త తరం నటీనటులు వెండితెరకు పరిచయం అవుతూనే ఉన్నారు. ఇటీవలే ఖుషి కపూర్, సనాయ కపూర్, సుహానా ఖాన్ లాంటి నటీమణులు కథానాయికగా ఆరంగేట్రం చేసారు. ఇప్పుడు నటి మహిమా చౌదరి కుమార్తె అరియానా చౌదరి బాలీవుడ్ లో తన లక్ చెక్ చేసుకోబోతోంది. సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ నటుడిగా పరిచయమైన నదానియాన్ ప్రీమియర్‌కు ఈ తల్లి-కూతుళ్లు హాజరైనప్పుడు మీడియా దృష్టిని ఆకర్షించారు. ఈ వేడుకలో అరియానా ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తన అందం క్యూట్ లుక్స్ గుబులు పుట్టించాయి.

# ఈషా.. డీసెంట్ హారర్ థ్రిల్లర్



హారర్ సినిమాలకు ఓ అడ్వాంటేజ్ ఉంటుంది. కథ లేకపోయినా.. కథనం ఉంటే క్షమిస్తారు ఆడియన్స్. ఈషా విషయంలో దర్శకుడు శ్రీనివాస్ మన్నె అదే నమ్ముకున్నాడు. సినిమాలో కథ అంటూ ఏమీ ఉండదు.. ఒకే చోట జరుగుతుంది. కాకపోతే ప్రతీ సీన్‌లో భయపెట్టాలనే చూసాడు.. అక్కడక్కడా బాగానే సక్సెస్ అయ్యాడు కూడా. డైరెక్టర్ 40 పర్సెంట్ రాసుకుంటే.. మ్యూజిక్ డైరెక్టర్ 60 శాతం న్యాయం చేసాడు. 2 గంటల నిడివే ఉన్నా.. కాస్త ల్యాగ్ ఫీల్ అయితే కచ్చితంగా వస్తుంది. ఇంటర్వెల్ వరకు స్లోగానే వెళ్లిన కథనం.. సెకండాఫ్‌లో ఊపందుకుంది. ముఖ్యంగా చివరి 20 నిమిషాల సినిమా అదిరిపోయింది. అప్పటికే కొన్ని ట్విస్టులు అర్థమైనా.. వాటిని రివీల్ చేసినపుడు ఆసక్తికరంగా అనిపించింది. క్లైమాక్స్ సినిమాకు ప్రాణం.. అక్కడ బాగా రాసుకున్నాడు దర్శకుడు శ్రీనివాస్. త్రిగుణ్, హెబ్బా పటేల్, సిరి, అఖిల్ రాజ్.. నలుగురు బాగా నటించారు. మరో కీలక పాత్రలో సీనియర్ నటుడు పృథ్వీ బాగున్నాడు. మ్యూజిక్ డైరెక్టర్ మాత్రం పూర్తి న్యాయం చేసాడు. మేకర్స్ చెప్పినట్లు మరీ గుండె ఆగిపోయేంత భయంగా అయితే లేదు ఈషా.

**ఓవరాల్‌గా ఈషా.. కొన్ని లోపాలున్నా.. డీసెంట్ హార్రర్ థ్రిల్లరే..!**

**సమీక్షకుడు: ప్రవీణ్ కుమార్, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు**



# హాట్ బాంబ్ పేల్చిన ప్రగ్యా జైస్వాల్

రకుల్ ప్రీత్ సింగ్ భర్త ప్రముఖ నిర్మాత, నటుడు అయినా జాకీభగ్నాని పుట్టినరోజు వేడుకలు ఇటీవల ఘనంగా జరిగాయి. ముఖ్యంగా పలువురు సెలబ్రిటీలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు జాకీ భగ్నానీ. అలా బర్తడే వేడుకకు హాజరైన ప్రగ్యా జైస్వాల్ తన అందంతో అందరిని ఒక్కసారిగా మెస్మరైజ్ చేసింది. పింక్ కలర్ మినీ షాట్ ధరించిన ఈమె.. పాపారాజీల ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. ఈమె అందాలను చూసిన అభిమానులు ప్రగ్యా అందాలతో హాట్ బాంబు పేల్చింది అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# 63 ఏళ్ల వయసులో రాధిక సాహసం

సీనియర్ హీరోయిన్ రాధిక ఓ బ్రాండ్ గానే బుల్లి తెరపై తనదైన ముద్ర వేసారు. విభిన్న పాత్రల్లో బుల్లి తెర ప్రేక్షకుల్ని అలరించారు. అలాగే డేర్ అండ్ డ్యాషింగ్ ఉమెన్ గానూ ఆమెకు గుర్తింపు ఉంది. ఎలాంటి విషయంపైనైనా ఓపెన్ గా మాట్లాడటం ఆమె నైజం. ఈ నేపథ్యంలో తాజాగా రాధిక శరత్ కుమార్ వెండి తెరపై సోలోగానూ సత్తా చాటడానికి సిద్దమయ్యారు. రాధిక ప్రధాన పాత్రలో %-%తియికిళవి %-%అనే చిత్రం తెరకెక్కుతోంది. మురుగేశన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను స్టార్ హీరో శివ కార్తికేయన్ నిర్మిస్తున్నాడు. ఇందులో రాధిక పవునుతాయి అనే రుణాలిచ్చే వృద్దిరాలి పాత్రలో నటిస్తున్నారు. ఆ పాత్రలో రాధిక ఆహార్యం ఎంతో వైవిధ్యంగా ఉంది. ముసలి అవ్వగా రాధిక ఆ పాత్రలో ఒదిగిపోయినట్లే కనిపిస్తున్నారు. రిలీజ్ అయిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది.




# శంబాల.. ఇంట్రెస్టింగ్ మిస్టిక్ థ్రిల్లర్

ఇదేవుడు, సైన్స్.. ఈ రెండింటి మధ్య పోరు అంటే ఎప్పుడు ఆసక్తికరమే. శంబాల సినిమాల కోసం దర్శకుడు యుగంధర్ ముని తీసుకున్నది ఇదే లైన్. సైన్స్ గొప్ప అనే హీరో.. దానికి మించింది ఉంది అని నమ్మే ఊరు జనం. ఈ రెండు వర్గాల మధ్య జరిగే కథ శంబాల. చాలా ఆసక్తికరంగా సినిమాను మొదలు పెట్టాడు దర్శకుడు యుగంధర్. తొలి పది నిమిషాల్లోనే అసలు కథ చెప్పేసాడు. ఆ తర్వాత వచ్చే సన్నివేశాలు కూడా ఆసక్తికరంగానే ఉన్నాయి. ఇంటర్వెల్ వరకు ఏం జరుగుతుంది అనే ఆసక్తి అందరిలోనూ ఉంటుంది. సెకండ్ హాఫ్ మెయిన్ కథ ఓపెన్ అయిన తర్వాత.. స్క్రీన్ ప్లే మరింత వేగంగా పరుగులు పెట్టింది. మధ్యమధ్యలో సైన్స్ కంటే మించింది మరొకటి ఉంది అని నిరూపించే సన్నివేశాలు సినిమాపై ఆసక్తి మరింత పెంచేస్తాయి. దుష్టశక్తుల ఆవహించిన శరీరం చేసే వింత చేష్టలు.. దాన్ని అరికట్టలేక పాట్లు పడే ఊరు జనం. వీళ్ళ మధ్యలో హీరో చేసే పోరాటం.. ఎవరికి తెలియకుండా దేవత అందించే సాయం.. ఇలాంటి కొన్ని సన్నివేశాలు శంభాలను మరింత ప్రత్యేకంగా మార్చాయి. క్లైమాక్స్ చాలా బాగా డిజైన్ చేసుకున్నాడు దర్శకుడు. ఏం జరుగుతుందా అనే ఆసక్తికి ఒక మంచి ముగింపు ఇచ్చాడు. ఆది సాయికుమార్ ఇది చాలా రోజుల తర్వాత ఒక మంచి కం బ్యాక్ సినిమా. అర్చన అయ్యర్, మధునందన్ క్యారెక్టర్స్ బాగున్నాయి. శ్రీ చరణ్ పాకాల సంగీతం ఆకట్టుకుంటుంది. దర్శకుడు యుగంధర్ ముని మంచి లైన్ తీసుకున్నాడు.

**ఓవరాల్ గా శంబాల.. ఇంట్రెస్టింగ్ మిస్టిక్ థ్రిల్లర్..!**

**సమీక్షకుడు: ప్రవీణ్ కుమార్, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు**

# దండోరా.. ఒక మంచి సినిమా




కులం.. కాదనుకోలేం.. కావాలనుకోలేం.. అలా సాగిపోవాలంతే. అలాంటి క్యాస్ట్ జోన్ లో వచ్చిన మరో సినిమా దండోరా. కానీ ఇక్కడే దర్శకుడు ఇందులో కొత్త టర్న్ తీసుకున్నాడు. కులం అంటే.. ఎప్పుడూ అగ్ర కులం వల్ల తక్కువ కులం నష్టపోవడం చూపిస్తారు. దండోరాలో మాత్రం బాధితుడే అగ్ర కులం వాడు కావడం కొత్తగా ఉంది. ఫస్ట్ హాఫ్ వరసగా క్యారెక్టర్స్ ఎంట్రీ ఇస్తుంటాయి. అన్నీ పరిచయం చేస్తూ.. అక్కడక్కడా తాను చెప్పాలనుకున్న పాయింట్ చెప్పాడు దర్శకుడు మురళీకాంత్. ఇంటర్వెల్ కు సినిమా పీక్ ఎమోషన్ కు వెళ్ళింది. ఇంటర్వెల్ చాలా హార్డ్ హిట్టింగ్ అండ్ రియలిస్టిక్ గా తీసారు. సెకండ్ హాఫ్ బాగా వేగంగా, ఎమోషనల్ గా వెళ్ళింది. శివాజీతో ఓ కోర్టు సీన్ ఉంటుంది.. అక్కడి నుంచి సినిమా నెక్స్ట్ లెవెల్ కి వెళ్ళింది. ఆ సీన్ లో రైటింగ్ చాలా బాగుంది. క్లైమాక్స్ కూడా వెరీ ఎమోషనల్ అండ్ హార్డ్ హిట్టింగ్. శివాజీ మరోసారి అదరగొట్టాడు.. మంగపతికి సీక్వెల్ చూసినట్టుంది. సెకండ్ హాఫ్ లో శివాజీ పాత్రలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి. నవదీప్ 2.0 అని స్క్రీన్ మీద పడింది.. నిజంగానే 2.0 చూపించాడు సర్పంచ్ రోల్ లో. నందుకు చాలా రోజుల తర్వాత మంచి క్యారెక్టర్ పడింది. రవికృష్ణ, మణిక, మౌనిక రెడ్డి, బిందు మాధవి అంతా బాగా నటించారు. మార్క్ కే రాబిన్ మ్యూజిక్ బాగుంది. దర్శకుడు మురళీకాంత్ రూరల్ బ్యాక్ డ్రాప్ లో ఒరిజినల్ అప్రోచ్ తో సినిమా చేశాడు.

**ఓవరాల్ గా దండోరా.. హానెస్ట్ అటెంప్ట్.. ఒక మంచి సినిమా**

**సమీక్షకుడు: ప్రవీణ్ కుమార్, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టు**

# క్రిస్మస్ వేడుకల్లో క్రికెటర్లు



యేసు క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచమంతా వేడుకలా చేసుకుంటోంది. సెలబ్రిటీలు, క్రీడాతారలు సైతం క్రిస్మస్ సంబురాల్లో మునిగిపోయారు. భారత క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, స్మృతి మంధానలు రెడ్ లుక్‌తో నవ్వులు చిందించారు. ఎరుపు రంగు డ్రెస్ ధరించిన వీరిద్దరూ.. తలపై శాంతా క్యాప్‌తో మురిసిపోయారు. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లు సైతం అభిమానులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయ శతకం బాదిన జెమీమా రోడ్రిగ్స్ ఈసారి ఇంటికి దూరంగానే క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేసుకుంది. ఐదు టీ20ల సిరీస్ కోసం జట్టుతో కలిసున్న తను.. వైస్‌కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి సందడి చేసింది. శాంతాక్లాజ్‌ను తలపించేలా.. ఎర్రని డ్రెస్, తలకు రెడ్ టోపీతో వీరిద్దరూ చిరునవ్వులు చిందిస్తూ కెమెరాకు ఫోజిచ్చారు. టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసి సోఫీ షినేతో కలిసి సందడిగా క్రిస్మస్ సంబురాలు చేసుకున్నాడు. నెదర్లాండ్స్‌కు ఆడుతున్న భారత సంతతి క్రికెటర్ తేజా నిడమనూరు సైతం తన ఇంట్లో క్రిస్మస్ ట్రీని అలకరించుకున్నాడు. ఆ ట్రీ పక్కన నిల్చొని.. చేతిలో పెంపుడు కుక్కతో అతడు అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్లు గ్రేస్ హ్యారిస్, అలీసా హేలీలు క్రిస్మస్‌ను ఇంట్లోనే చేసుకున్నారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ తబ్రేజ్ షంసీ క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్ బొమ్మ ముందు తన కుమారుడిని ఎత్తుకొని ఖుషీ అయ్యాడు. ఇక యాషెస్ సిరీస్‌లో చేతులెత్తేస్తున్న ఇంగ్లండ్ క్రికెటర్లు మెల్‌బోర్న్ టెస్టు కోసం శాంతా క్యాప్‌తోనే నెట్స్‌లో ప్రాక్టీస్ చేశారు. వెటరన్ పేసర్ స్టువార్ట్ బ్రాడ్ వైన్ గ్లాస్‌తో క్రిస్మస్ పండుగను ఎంజాయ్ చేశాడు. ఆసీస్ వెటరన్ మాథ్యూ హెడేన్ కూతురు గ్రేస్ హెడేన్‌తో కలిసి క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేసుకున్నాడు. మాజీ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, ఆరోన్ ఫించ్‌లు కుటుంబంతో కలిసి ఈ వేడకలో పాల్గొన్నారు.




## ఈ ఏడాది బీసీసీఐ లాభం

# 3,358 కోట్లు

ప్రపంచ క్రికెట్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) మరోసారి రారాజుగా నిలిచింది. రిచెస్ట్ క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ ఈ ఏడాది భారీ లాభాలను నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏకంగా రూ.3,358 కోట్ల లాభాన్ని అందుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ యాప్స్ నిషేధం, ఐసీసీ ఆదాయంలో వాటా తగ్గడం వంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ బీసీసీఐ తన ఆర్థిక పటిష్టతను చాటుకుంది. బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ అందించిన వివరాల ప్రకారం బోర్డు జనరల్ ఫండ్ వృద్ధి గతేడాది రూ.7,988 కోట్లుగా ఉండగా.. ఈ ఏడాది రూ.11,346 కోట్లకు పెరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ లాభం రూ. 6, 728 కోట్లకు పెరుగుతుందని బోర్డు అంచనా వేస్తోంది. భారత ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆన్‌లైన్ గేమింగ్ చట్టాల కారణంగా డ్రీమ్ 11 టీమిండియా జెర్సీ స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకుంది. టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా మూడేళ్ల కాలానికి బీసీసీఐతో డ్రీమ్ 11 రూ.358 కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. కానీ ఆన్‌లైన్ గేమింగ్ చట్టాల కారణంగా మధ్యలో ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చింది. డ్రీమ్ 11 తప్పుకోవడం కూడా బీసీసీఐకి కలిసొచ్చింది. నయా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్‌తో బీసీసీఐ భారీ డీల్ కుదుర్చుకుంది. అపోలో టైర్స్.. మ్యాచ్‌కు రూ. 4.5 కోట్లు చెల్లిస్తుండగా.. డ్రీమ్ 11 మ్యాచ్‌కు రూ. 4 కోట్లు చెల్లించేది. దాంతో బీసీసీఐకి కొత్త స్పాన్సర్‌షిప్ డీల్ ద్వారా మ్యాచ్‌కు రూ.50 లక్షల ఆదాయం అదనంగా లభించింది. ఇదే విషయాన్ని బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ పేర్కొంది. బోర్డు తమ నిధులను సమర్థవంతంగా నిర్వహించడం వల్ల వడ్డీ రూపంలోనే సుమారు రూ.1,500 కోట్లు ఆదాయాన్ని ఆర్జించింది. గతేడాది వడ్డీ ఆదాయం రూ.1,368 కోట్లు మాత్రమే. ఐపీఎల్, అంతర్జాతీయ మ్యాచ్‌ల మీడియా రైట్స్, ఇతర వాణిజ్య ఒప్పందాల ద్వారా బీసీసీఐ భారీ ఆదాయాన్ని పొందింది. ఐసీసీ నుంచి వచ్చే ఆదాయం వాటాలో తగ్గుదల ఉన్నప్పటికీ.. బోర్డు స్వయం సమృద్ధి, సమర్థవంతమైన ఆర్థిక ప్రణాళికతో ప్రపంచంలోనే ధనిక స్పోర్ట్స్ బోర్డుగా తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ప్రస్తుతం ఐసీసీ నుంచి బీసీసీఐ అత్యధికంగా 38.5 శాతం వాటాను పొందుతుంది. భారీ లాభాలను పొందిన బీసీసీఐ.. భవిష్యత్తు అవసరాల కోసం భారీ మొత్తంలో నిధులను కేటాయించింది. మౌలిక సదుపాయల కోసం రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ల స్టేడియాల అభివృద్ధి, సబ్సిడీల కోసం రూ. 500 కోట్లు పక్కనపెట్టింది. ఆదాయపన్ను చెల్లింపుల కోసం రూ.3,320 కోట్లు, అత్యవసర నిధిగా రూ.1,000 కోట్లు, కోర్టు కేసులు, ఇతర ఖర్చుల కోసం రూ.160 కోట్లు కేటాయించింది.

# శ్రేయస్ వచ్చేస్తున్నాడు

## న్యూజిలాండ్ సిరీస్‌తో పునరాగమనం



టీమిండియా మ్యాచ్ విన్నర్ శ్రేయస్ అయ్యర్ వచ్చేస్తున్నాడు. సిడ్నీ వన్డేలో గాయంతో రెండు నెలలకుపైగా ఆటకు దూరమైన అయ్యర్.. పునరాగమనం కోసం సిద్ధమవుతున్నాడు. స్వదేశంలో జరగనున్న న్యూజిలాండ్ సిరీస్ స్క్వాడ్‌లో ఈ స్టార్ క్రికెటర్ ఉంటాడనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతకంటే ముందు విజయ్ హజారే ట్రోఫీలో అయ్యర్ ఆడుతాడని సమాచారం. ప్రస్తుతం బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ మెరుగుపరుచుకుంటున్న అతడు బ్యాటింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. గురువారం అయ్యర్ సాధన చేస్తున్న వీడియోలు బయటకొచ్చాయి. వన్డేల్లో కీలకమైన ఆటగాడిగా ఎదిగిన శ్రేయాస్ అయ్యర్ పునరాగమనం చేసేందుకు రెఢీగా ఉన్నాడు. సర్జరీ అనంతరం వేగంగా కోలుకున్న భారత స్టార్.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నిపుణుల పర్యవేక్షణలో ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరవుతున్నాడు. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేలకు దూరమైన అతడు.. వచ్చే ఏడాది న్యూజిలాండ్ సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశముంది. సీఓఈ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు సెలెక్టర్లు అయ్యర్ పేరును పరిశీలిస్తారు. కొత్త ఏడాది ఆరంభంలో కివీస్ టీమ్ వన్డే, టీ20 సిరీస్‌ల కోసం భారత్‌కు రానుంది. జనవరి 11న వడోదరలో తొలి వన్డేతో వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానుంది.



## టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ ఎప్పుడు?

### సెలెక్టర్లను ప్రశ్నించిన శశిథరూర్

భారత క్రికెట్‌లో 14 ఏళ్ల టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ సృష్టిస్తున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పై కేవలం 84 బంతుల్లోనే 190 పరుగులు చేసి యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్నాడు. తాజాగా ఈ యువకెరటం ప్రతిభకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కూడా ఫిదా అయ్యారు. వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూసిన శశి థరూర్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ప్రశంసల వర్షం కురిపించారు. గతంలో సచిన్ టెండూల్కర్ 16 ఏళ్లకే అంతర్జాతీయ అరంగేట్రం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "గతంలో ఒక 14 ఏళ్ల కుర్రాడు ఇంతటి అసాధారణ ప్రతిభను ప్రదర్శించడం మనం సచిన్ టెండూల్కర్ విషయంలోనే చూశాం. ఇప్పుడు వైభవ్ ఆట చూస్తుంటే అద్భుతంగా ఉంది. మరి సెలెక్టర్లు ఇంకా దేని కోసం వేచి చూస్తున్నారు?' అని శశి థరూర్ ప్రశ్నించారు. వైభవ్‌ను వెంటనే భారత జట్టులోకి తీసుకోవాలని కోరుతున్నప్పటికీ, సాంకేతికంగా అది ఇప్పుడు సాధ్యం కాదు. దీనికి కారణం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ పెట్టిన ఒక నిబంధన. 2020లో ఐసీసీ తెచ్చిన నిబంధన ప్రకారం, అంతర్జాతీయ క్రికెట్ ఆడాలంటే ఏ ఆటగాడికైనా కనీసం 15 ఏళ్లు నిండి ఉండాలి. వైభవ్ ఇప్పుడు 14 ఏళ్ల వయస్సులో ఉన్నాడు. ఆయన 2026, మార్చి 27 నాటికి 15 ఏళ్లు పూర్తి చేసుకుంటాడు. ఆ తర్వాతే సెలక్టర్లు అతడిని సీనియర్ టీమిండియాలోకి ఎంపిక చేసే అవకాశం ఉంటుంది.

## దక్షిణాఫ్రికాలో టీ20 పండుగ

### నేటి నుంచే ఎస్ఏ20 నాలుగో సీజన్




ప్రపంచమంతా విస్తరించిన ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్ సందడి శుక్రవారం దక్షిణాఫ్రికాలో మొదలవ్వనుంది. మూడు సీజన్లుగా అభిమానులను అరలిస్తున్న ఎస్ఏ20 నాలుగో ఎడిషన్ డిసెంబర్ 26 నుంచి షురూ కానుంది. ఐపీఎల్, బిగ్‌బాష్ లీగ్ తరహాలో క్రేజ్ సంపాదించుకున్న ఎస్ఏ20లో టైటిల్ కోసం ఆరు జట్లు పోటీపడనున్నాయి. దాదాపు నెలరోజులు ఉత్కంఠ పోరాటాలతో కొనసాగే ఈ టోర్నీలో విజేత ఎవరో జనవరి 25న జరిగే ఫైనల్‌తో తేలిపోనుంది. టీ20ల్లోని మజాను అభిమానులకు పంచేందుకు ఎస్ఏ20 సిద్ధమవుతోంది. అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాలుగో సీజన్ రేపటి నుంచే ప్రారంభమవుతుంది. తొలి పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఎంఐ కేప్‌టౌన్‌తో డర్బన్ సూపర్ జెయింట్స్ తలపడనుంది. డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో నాలుగు వారాల పాటు సందడిగా సాగే ఈ టోర్నీలో టాప్-4 జట్లు ప్లే ఆఫ్స్‌కు దూసుకెళ్తాయి. జనవరి 25న ఫైనల్‌తో ఈ లీగ్ ముగుస్తుంది. టోర్నీ ఆరంభానికి మరికొన్ని గంటలే ఉన్నందున గురువారం లీగ్ కమిషనర్ గ్రేమ్ స్మిత్, జేపీ డుమినీ, డూప్లెసిస్, షాన్ పొలాక్, హాషీం ఆమ్లాలు ట్రోఫీని ఆవిష్కరించారు.

**ముఖ్యమైన తేదీలు:**

**జనవరి 21 - క్వాలిఫయర్ 1 - టేబుల్ టాపర్స్ మధ్య.**

**జనవరి 22 - ఎలిమినేటర్ - మూడు, నాలుగో స్థానాల్లోని జట్ల మధ్య.**


**జనవరి 23 - క్వాలిఫయర్ 2 - క్వాలిఫయర్ 1లో ఓడి.. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్లు తలపడుతాయి.**

**జనవరి 25, ఫైనల్ - క్వాలిఫయర్ 1, క్వాలిఫయర్ 2 మధ్య జరుగుతుంది.**

## ఇంగ్లండ్ హెడ్‌కోచ్‌గా రవిశాస్త్రి!



ఒకప్పుడు 'బజ్ బాట'తో ప్రత్యర్థులను బెంబేలెత్తించిన ఇంగ్లండ్ యాషెస్ సిరీస్‌లో చతికిలపడుతోంది. ఈసారి యాషెస్ సిరీస్ గెలవాలనుకున్న ఆ జట్టు పేలవ ప్రదర్శనతో కంగుతిన్నది. హ్యాట్రిక్ ఓటములతో యాషెస్ కలను కల్లలు చేసుకుంది. స్టార్లతో నిండిన ఇంగ్లండ్ బ్యాటింగ్ యూనిట్ కొత్త కుర్రాళ్లలా కుప్పకూలడంతో ఆసీస్ పర్యటన తర్వాత హెడ్‌కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌పై వేటు పడనుందనే వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్ గాడీలో పడాలంటే అది రవి శాస్త్రి వల్లే అవుతోందని అంటున్నాడు ఆ దేశ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్. క్రికెట్‌కు పుట్టినిల్లు ఇంగ్లండ్. కానీ, ఇప్పుడు ఆ జట్టు ఆట పాతాళానికి చేరింది. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని సమం చేసిన ఉత్సాహంతో ఆస్ట్రేలియాకు వెళ్లిన ఇంగ్లండ్‌కు అక్కడ పరాజయాలే పలకరిస్తున్నాయి. దూకుడే మంత్రగా ఆడే ఆ జట్టు ఐదు రోజులు ఆడలేక ఆతిథ్య దేశానికి సిరీస్ అప్పగించింది. దాంతో.. కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌ను తప్పించాలనే వాదనలు వినిపిస్తున్నాయి.




# దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్?

భారతదేశానికి ఉత్తరాన ఢిల్లీ ఉన్నట్లుగానే, భౌగోళికంగా, వ్యూహాత్మక భద్రత పరంగా దక్షిణాన హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయాలనే చర్చ మళ్లీ మొదలైంది. బాబాసాహెబ్ అంబేద్కర్ తన 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' పుస్తకంలో ఈ ప్రతిపాదనను ప్రస్తావించారనే నెపంతో, నేడు కేంద్రంలోని కొందరు పెద్దలు ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. అయితే, పైకి అభివృద్ధిలా కనిపిస్తున్న ఈ ప్రతిపాదన వెనుక తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగించే ప్రమాదం దాగి ఉంది. తెలంగాణ ప్రజలు కొన్ని దశాబ్దాల పాటు 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదంతో పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారు. ఆ పోరాటానికి కేంద్ర బిందువు హైదరాబాద్. ఇప్పుడు హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేస్తే, అది కేంద్ర పాలిత ప్రాంతంగా మారే అవకాశం ఉంది. ఒకవేళ కేంద్రం నేరుగా పరిపాలన చేపడితే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత రాజధానిపై నియంత్రణ కోల్పోతుంది. ఇది తెలంగాణ ప్రజల సార్వభౌమత్వానికి, అస్తిత్వానికి గొడ్డలి పెట్టు అవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో సింహభాగం హైదరాబాద్ నుంచే వస్తుంది. ఐటీ రంగాలు, పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ ద్వారా వచ్చే పన్నులు రాష్ట్ర అభివృద్ధికి కీలకం. ఒకవేళ హైదరాబాద్ కేంద్ర పరిధిలోకి వెళ్తే, ఆ ఆదాయం కేంద్ర ఖజానాకు చేరుతుంది. ఇప్పటికే నిధుల కేటాయింపులో కేంద్రం నుండి తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్న వాదన బలంగా ఉంది. ఇప్పుడు ఉన్న ఆదాయ వనరును కూడా కోల్పోతే తెలంగాణ ఆర్థిక పరిస్థితి కుప్పకూలే ప్రమాదం ఉంది. హైదరాబాద్‌లో స్థానికులకు దక్కే ఉపాధి అవకాశాలు, విద్యావకాశాలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపుతుంది. దేశానికి రెండో రాజధానిగా మారితే, దేశవ్యాప్తంగా వలసలు పెరిగి, స్థానిక తెలంగాణ యువతకు దక్కాల్సిన ఉద్యోగాల్లో తీవ్ర పోటీ ఏర్పడుతుంది. అంతేకాకుండా, భూముల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరి, స్థానికులు తమ సొంత నగరంలోనే అద్దెకు ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. హైదరాబాద్ అంటే కేవలం భవనాల సముదాయం కాదు, అది గంగా-జమునా తెహజీబ్ (భిన్నత్వంలో ఏకత్వం)కు ప్రతీక. తెలంగాణ సంస్కృతి, భాష, పండుగలు ఈ నగరంతో ముడిపడి ఉన్నాయి. కేంద్ర నియంత్రణ పెరిగితే, నగర ప్రత్యేకతను దెబ్బతీసి, ఒక రకమైన 'ఏకరీతి' సంస్కృతిని రుద్దే ప్రయత్నం జరుగుతుందనే ఆందోళన మేధావుల్లో వ్యక్తమవుతోంది. ఒక రాష్ట్రానికి రాజధానిగా ఉంటూనే, దేశానికి రెండో రాజధానిగా వ్యవహరించడం పాలనాపరమైన గందరగోళానికి దారితీస్తుంది. భద్రత పేరుతో ఆంక్షలు పెరగడం వల్ల సామాన్య ప్రజల జీవనశైలి దెబ్బతింటుంది. ట్రాఫిక్ సమస్యల నుండి మొదలుకొని పరిపాలన అధికారాల వరకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల మధ్య నిరంతర ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. అభివృద్ధి పేరుతో తెలంగాణ హక్కులను హరించడం సమంజసం కాదు. దేశ సమగ్రత కోసం దక్షిణ భారతంపై దృష్టి సారించాలనుకుంటే, హైదరాబాద్‌ను దోచుకోవడం కాకుండా, ఇక్కడ మౌలిక సదుపాయాల కల్పనకు, పరిశ్రమల స్థాపనకు కేంద్రం అదనపు నిధులు కేటాయించాలి. తెలంగాణ ప్రజలు కోరుకున్నది 'స్వయం పాలన'. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా మార్చడం అంటే ఆ స్వయం పాలన స్వప్నాన్ని నీరుగార్చడమే. తెలంగాణ సమాజం ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అభివృద్ధి ముసుగులో జరుగుతున్న రాజకీయ చదరంగంలో హైదరాబాద్ బలికాకూడదు.

**- ఈవార్తలు సంపాదకీయ విభాగం**

# అచంచల దేశ భక్తి.. ఉద్ధమ్ సింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఎందరో వీరులు తమ రక్తాన్ని ధారపోశారు. కొందరు అహింసా మార్గంలో పోరాడితే, మరికొందరు 'కంటికి కన్ను' సిద్ధాంతంతో బ్రిటీష్ సామ్రాజ్య పునాదులను కదిలించారు. అటువంటి విప్లవకారులలో అగ్రగణ్యుడు, పంజాబ్ కేసరి భగత్ సింగ్ ఆశయ వారసుడు సర్దార్ ఉద్ధమ్ సింగ్. 21 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ, ఖండంతరాలు దాటిన ప్రతీకారం, మాతృభూమి పట్ల అచంచలమైన భక్తి - ఇదీ ఉద్ధమ్ సింగ్ జీవితం. నేటి స్వార్థపూరిత, విలాసవంతమైన ప్రపంచంలో కొట్టుమిట్టాడుతున్న యువతకు ఉద్ధమ్ సింగ్ జీవితం ఒక దిక్సూచి. 1919 ఏప్రిల్ 13- వైశాఖి పండుగ రోజు.





రణధీర్ గుండు

అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్ మైదానంలో శాంతియుతంగా సమావేశమైన వేలాది మంది భారతీయులపై జనరల్ డయ్యర్ విచక్షణారహితంగా కాల్పులు జరిపించాడు. ఆ రక్తపాతంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో పదిహేడేళ్ల బాలుడిగా ఉన్న ఉద్ధమ్ సింగ్, ఆ మారణహోమాన్ని కళ్లారా చూశారు. ఆ నేల మీద చిందిన రక్తం ఆయన మనసులో ప్రతీకార జ్వాలను రగిలించింది. ఈ మారణకాండకు ప్రధాన కారకుడైన పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓ డ్వాయర్‌ను అంతమొందించడమే తన జీవితాశయంగా మార్చుకున్నారు. నేటి కాలంలో యువత చిన్న విఫలానికే కుంగిపోతున్నారు. లక్ష్యం నెరవేరకపోతే నిరాశ చెందుతున్నారు. కానీ ఉద్ధమ్ సింగ్ తన లక్ష్యం కోసం ఏకంగా 21 ఏళ్లు వేచి చూశారు. ఆఫ్రికా, అమెరికా, యూరప్ వంటి దేశాలు తిరుగుతూ, మారువేషాలు వేస్తూ, కార్మికుడిగా పనిచేస్తూ నిరంతరం తన లక్ష్యంపైనే దృష్టి పెట్టారు. 1940 మార్చి 13న లండన్‌లోని కాక్స్టన్ హాల్‌లో మైకేల్ ఓ డ్వాయర్‌ను కాల్చి చంపి, తన శపథాన్ని నెరవేర్చుకున్నారు. ఈ 'పట్టుదల' నేటి యువతకు అత్యంత అవసరం. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే తక్షణ ఫలితాల కోసం ఆరాటపడకుండా, నిరంతర కృషి, సహనం ఉండాలని ఆయన జీవితం చెబుతుంది. ఉద్ధమ్ సింగ్ తన పేరును 'రామ్ మొహమ్మద్ సింగ్ ఆజాద్' గా మార్చుకున్నారు. ఇందులో హిందూ, ముస్లిం, సిక్కు మతాల కలయిక ఉంది. భారత దేశం అంటే కేవలం ఒక భూభాగం కాదని, అన్ని మతాల సమ్మేళనమని ఆయన బలంగా నమ్మారు. నేటి సమాజంలో మతం పేరుతో జరుగుతున్న విద్వేషాలను అరికట్టడానికి ఉద్ధమ్ సింగ్ పాటించిన ఈ సమభావన యువతకు ఆదర్శం. దేశాభివృద్ధిలో కులమతాలకు తావులేదని, 'భారతీయుడు' అనే గుర్తింపు మాత్రమే ఉండాలని ఆయన నిరూపించారు. ఉద్ధమ్ సింగ్ కేవలం ఒక హంతకుడు కాదు, ఆయన ఒక గొప్ప ఆలోచనాపరుడు. భగత్ సింగ్‌ను తన గురువుగా భావించేవారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సామాజిక సమానత్వం కోసం పరితపించారు. దేశభక్తి అంటే కేవలం జెండా పండుగ రోజు జెండా ఎగురవేయడం కాదు, దేశాభివృద్ధికి ఆటంకంగా ఉన్న అవినీతి, అశాంతి, అసమానతలపై పోరాడటమే అసలైన దేశభక్తి అని ఆయన చర్యలు చాటిచెబుతాయి. ప్రస్తుత యువత పాశ్చాత్య సంస్కృతి వ్యామోహంలో పడి మాతృభూమి విలువలను మరుస్తున్నారు. ఉద్ధమ్ సింగ్ విదేశాల్లో ఉన్నా తన మూలాలను మరువలేదు. లండన్ కోర్టులో ఆయన గంభీరంగా చెప్పిన మాటలు: "నేను నా దేశం కోసం ప్రాణత్యాగం చేస్తున్నందుకు గర్వపడుతున్నాను. నా దేశ ప్రజల కష్టాలను చూసి నేను మౌనంగా ఉండలేకపోయాను." నేటి యువతకు కావాల్సింది ఇటువంటి సామాజిక బాధ్యత. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే తత్వం, బాధితుల పట్ల కరుణ, దేశం పట్ల అంకితభావం కలిగినప్పుడే ఉద్ధమ్ సింగ్ వంటి వీరుల బలిదానానికి సార్థకత లభిస్తుంది. సర్దార్ ఉద్ధమ్ సింగ్ ఒక వ్యక్తి కాదు, ఒక అగ్నిశిఖ. అన్యాయాన్ని ఎదిరించే ధైర్యానికి, లక్ష్యం పట్ల ఉన్న అంకితభావానికి ఆయన నిలువెత్తు రూపం. డిజిటల్ ప్రపంచంలో మునిగిపోతున్న నేటి యువత ఒక్కసారి ఉద్ధమ్ సింగ్ చరిత్రను చదవాలి. ఆయన చూపిన ధైర్యాన్ని, క్రమశిక్షణను తమ జీవితాల్లోకి ఆహ్వానించాలి. దేశం మనకు ఏమి ఇచ్చింది అని అడగడం మానేసి, దేశం కోసం మనం ఏమి చేయగలం అని ఆలోచించిన రోజే మనం ఉద్ధమ్ సింగ్‌కు ఇచ్చే నిజమైన నివాళి. భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో ఉద్ధమ్ సింగ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆయన స్ఫూర్తి నేటి తరానికి, రాబోయే తరాలకు నిరంతరం వెలుగునిచ్చే ధ్రువతార.

## రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811


OWNED, PUBLISHED BY **BOMMAKANTI SHRAVAN KUMAR**, PRINTED BY SUNDAY PRINTING PRESS, #3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR - 522006, ANDHRA PRADESH. PUBLISHED AT #4-36, BALWANTHAPOOR, MALLIAL MANDAL, JAGITIAL DISTRICT - 505452, TELANGANA, EMAIL ID: contact@evarthalu.com, PHONE NUMBER: 9440455811, EDITOR: **BOMMAKANTI SHRAVAN KUMAR**, RNI REGD NO.: TGTEL/25/A1385. CORPORATE OFFICE: #1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI DISTRICT - 500010, TELANGANA. Landline: 040-35673004.